# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ ఆదివారం, 02 - జనవరి - 2025 సంపుటి : 16 సంచిక : 177 పేజీలు 08 వెల : 6/-


# వేతన జీవులకు ఊరట

## రూ.50,65,345 కోట్ల కేంద్ర బడ్జెట్



### ధరలు పెరిగేవి..

- 10 - 20 శాతానికి అల్లికల దుస్తులపై కస్టమ్స్ పన్ను పెంపు
- దిగుమతి చేసుకునే కొవ్వొత్తులు, విలాసవంతమైన పడవలు
- పాలీవినైల్ క్లోరైడ్ (పీవీసీ) ఉత్పత్తులు
- విదేశీ చెప్పులు
- స్మార్ట్ మీటర్లు, సోలార్ బ్యాటరీలు

### ధరలు తగ్గేవి..

- క్యాన్సర్ మందులు ప్రాణాలను రక్షించే మందులు
- ఎల్‌సీడీ, ఎల్‌ఈడీ టీవీలు
- మొబైల్ ఫోన్లు, వైద్య పరికరాల
- తోలు వస్తువులు
- ఫ్రోజెన్ చేపలు, చేపల పేస్ట్
- వెట్ బ్లూ లెదర్
- క్యారియర్-గ్రేడ్ ఈథర్నెట్ స్విచ్‌లు

- రూ.12 లక్షల వరకు ఐటి మినహాయింపు
- కొత్త పరిశ్రమలు ప్రారంభించేందుకు మహిళలు, ఎస్సీ, ఎస్టీలకు రూ.2 కోట్ల లోన్
- చిన్న పరిశ్రమల రుణపరిమితి రూ.10 లక్షలకు పెంపు
- రైతుల కోసం పీఎం ధన్ ధన్య కృషి యోజన
- ఎన్నికల రాష్ట్రం బీహార్ కు ప్రత్యేక కేటాయింపులు
- తొలిసారి రూ.50 లక్షల కోట్ల మార్క్ దాటిన కేంద్రం బడ్జెట్
- రూ.47 వేల కోట్ల డిజిన్వెస్ట్‌మెంట్ లక్ష్యం
- వరుసగా 8వ సారి బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలమ్మ

**న్యూఢిల్లీ:** సామాన్యులకు మాటలు చెప్పి.. కార్పొరేట్లు, పారిశ్రామిక వేత్తలకు మూటల్లో వడ్డించే మోడీ ప్రభుత్వం తాజా బడ్జెట్‌లోనూ అదే పరంపరను కొనసాగించింది. ఎట్టకేలకు మధ్య తరగతి ప్రజలు, ఉద్యోగుల డిమాండ్‌కు మాత్రం ఎన్‌డీఏ సర్కార్ తలొగ్గింది. ఎన్నో ఏండ్ల నుంచి ఆదాయపు పన్ను పరిమితులను పెంచాలనే డిమాండ్‌తో తాజాగా రూ.12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహా యింపును ఇచ్చింది. అయితే ద్రవ్యోల్బ ణం, పెరిగిన ధరలతో పోలిస్తే ఇది తక్కువే. ఆర్థిక సంవత్సరం 2025-26కు గాను రూ.50,65,345 కోట్లతో వార్షిక బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఇందులో అధిక భాగం పారిశ్రామిక వర్గాలకే దక్కింది. "దేశమంటే మట్టి కాదోరు.. దేశమంటే మనుషులోరు" అన్న గురజాడ సూక్తితో ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ బడ్జెట్‌ను ప్రారంభించారు. పేదలు, యువత, రైతులు, మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్నామని మాటలు చెప్పారు. కానీ.. వారికి ఇచ్చే కేటాయింపుల్లో భారీగా కోతలు పడ్డాయి. మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థల్లోని రూ.47,000 కోట్ల విలువ చేసే వాటాలను ప్రయివేటు, కార్పొరేట్ శక్తులకు విక్రయించాలని నిర్ణయించింది. భారత బీమా రంగంలో 100 శాతం ఎఫ్‌డీఐలను అనుమతిస్తూ. దేశీయ బీమా సంస్థల ఉనికిని ప్రమాదంలో పడేసింది. మరోవైపు అణు విద్యుత్, మౌలిక వసతుల కంపెనీలు, మెడికల్ టూరిజం, సోలార్, విద్యుత్ వాహనాలు, షిప్‌ల తయారీ, టెలికం రంగాల్లోని పారిశ్రామిక వర్గాలకు భారీ మద్దతును ప్రకటించి.. కార్పొరేట్ల పట్ల తన ప్రేమను ప్రదర్శించింది. సున్నా శాతం పేదరికం లక్ష్యమంటూనే ఆ వర్గాల ఉన్నతి కోసం తీసుకున్న చర్యలను మాత్రం వెల్లడించలేదు. ఉదయం 11 గంటలకు బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాగానే విపక్షాలు ఆందోళనకు దిగాయి.

## బడ్జెట్ స్వరూపం — అంకెలు రూ.కోట్లలో

| అంశం | 2023-24 వాస్తవ గణాంకాలు | 2024-2025 బడ్జెట్ అంచనాలు | 2024-2025 వాస్తవ (ప్రాథమిక) గణాంకాలు | 2025-2026 బడ్జెట్ అంచనాలు |
|---|---|---|---|---|
| 1. రెవెన్యూ వసూళ్లు | 27,29,036 | 31,29,200 | 30,87,960 | 34,20,409 |
| • పన్ను ఆదాయం | 23,27,251 | 25,83,499 | 25,56,960 | 28,37,409 |
| • పన్నేతర ఆదాయం | 4,01,785 | 5,45,701 | 5,31,000 | 5,83,000 |
| 2. మూలధన వసూళ్లు | 17,14,411 | 16,91,312 | 16,28,527 | 16,44,936 |
| • రుణాల రికవరీ | 26,646 | 28,000 | 26,000 | 29,000 |
| • ఇతర వసూళ్లు | 33,122 | 50,000 | 33,000 | 47,000 |
| • రుణాలు | 16,54,643 | 16,13,312 | 15,69,527 | 15,68,936 |
| మొత్తం ఆదాయం (1+2) | 44,43,447 | 48,20,512 | 47,16,487 | 50,65,345 |



# తెలంగాణకు ద్రోహం

- 1.63 లక్షల కోట్లు అడిగితే.. రూపాయి కూడా ఇవ్వలేదు
- జీడీపీకి 5% వాటా అందిస్తున్న రాష్ట్రంపై ఇంత నిర్లక్ష్యమా?
- బీజేపీకి 8 మంది ఎంపీలను ఇచ్చినా.. నిధులివ్వలేదు
- మంత్రులతో సీఎం రేవంత్ భేటీ..

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కేంద్ర బడ్జెట్ తెలంగాణ హక్కులను, ఆకాంక్షలను కాలరాసిందని రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర స్థాయిలో ఆక్షేపించిం ది. రాష్ట్ర సమస్యలు, అభివృద్ధి అంశాలను పట్టించుకోలేదని విమర్శించింది. స్థూల దేశీయోత్పత్తి(జీడీపీ)కి 5% వాటాను అందిస్తున్న తెలంగాణను కేం ద్రం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించింది. రాష్ట్రం నుంచి రూ.26 వేల కోట్ల పన్ను ఆదాయం కేంద్రానికి వెళ్లిందని, 8 మంది బీజేపీ ఎంపీలను తెలంగాణ గెలిపించి పంపించిందని గుర్తుచేసింది. అయినా.. తెలంగాణకు ప్రధాని మోదీ ద్రోహం చేశారని విమర్శించింది. ఈ బడ్జెట్‌లో కేంద్ర సెస్‌లను మరింత పెంచుకుందని, దానివల్ల రాష్ట్రాల పన్నుల వాటాలు తగ్గే ప్రమాదముందని ఆందోళన వ్యక్తంచేసింది. కేంద్ర సౌజన్య పథకాలపై రాష్ట్రాలు ఆధారపడేలా నిధులు పెంచిందని, సీఎస‌ఎస‌లను రాష్ట్రాలు వర్తింపజేసుకోవాలా? లేదా? అన్న స్వయం నిర్ణయాధికారాన్ని విస్మరించిందని విమర్శించింది. శనివారం సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగిన సమావేశంలో కేంద్ర బడ్జెట్‌పై చర్చించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, డి.శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలపై భట్టివిక్రమార్క ఓ పత్రికాప్రకటనను విడుదల చేశారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కూడా ఈ అంశంపై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సమస్యలు, అభివృద్ధి ప్రాధమ్యాలను కేంద్రం అర్థం చేసుకోలేకపోయిందని రాష్ట్ర ప్రభుత్వం విమర్శించింది. కొన్ని రకాల వస్తువులపై కస్టమ్ డ్యూటీని తగ్గిస్తున్నట్లు చెబుతూనే.. కేంద్రం తన సెస్‌లను పెంచుకుందని ఆరోపించింది. ఇలాంటి చర్యల వల్ల రాష్ట్రాలకు న్యాయబద్ధంగా రావాల్సిన పన్నుల వాటా తగ్గిపోయే ప్రమాదముందని ఆందోళన వ్యక్తంచేసింది.

## ఇది140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చే బడ్జెట్

### ప్రధాని నరేంద్రమోడీ



కేంద్రంలో ఎన్డీయే సర్కార్ మూడోసారి కొలువుదీరిన తర్వాత ప్రవేశ పెట్టిన పూర్తిస్థాయి బడ్జెపై ప్రధాని నరేంద్రమోడీ స్పందించారు. ఇది 140కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చే బడ్జెట్ అని కొనియాడారు. దీంతో పొదుపు , పెట్టుబడులు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పద్దు దేశాన్ని వికసిత్ భారత్‌వైపు అడుగులు వేయిస్తుందని పేర్కొన్నారు. "భారత అభివృద్ధి ప్రయాణంలో ఈ బడ్జెట్ ఒక ముఖ్యమైన మైలురాయి. ఇది 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలు నెరవేర్చే బడ్జెట్. అనేక రంగాల్లో యువతకు అవకాశాలు కల్పిస్తున్నాం. బడ్జెట్‌లు సాధారణంగా ఖజానాను పెంచేందుకు ఉద్దేశించింది. ఈ బడ్జెట్‌లో రూ. 12 లక్షల వరకు ఎలాంటి పన్ను లేదు. అన్ని ఆదాయ వర్గాలకు పన్నులను తగ్గించారు. ఇది మధ్య తరగతి ప్రజలకు ఎంతో ప్రయోజనకరం" అని ప్రధాని పేర్కొన్నారు. అణు ఇంధన రంగంలో ప్రైవేట్ పెట్టుబడులకు తలుపులు తెరవడం వంటి చర్యలు ఈ బడ్జెట్‌లో తీసుకు వచ్చిన గొప్ప సంస్కరణలు అన్నారు. ఉద్యోగాల కల్పన రంగాలన్నిటికీ బడ్జెట్‌లో ప్రాధాన్యం కల్పించడమైందని చెప్పారు. కీలకమైన సంస్కరణలను ప్రముఖంగా ప్రస్తావించారు. దేశంలో భారీ నౌకల నిర్మాణం

## చిల్లిగవ్వ తేలేకపోయారు

### బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు క్షమాపణ చెప్పాలి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కేంద్రం శనివారం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన 2025-26 బడ్జెట్‌లో తెలంగాణకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు రాష్ట్రానికి చిల్లిగవ్వ తేలేక పోయారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు ఒక ప్రకటనలో విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతున్న సీఎం రేవంత్ రెడ్డి, బీజేపీకి చెందిన కేంద్ర మంత్రులు, ఎంపీలు తెలంగాణ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. జాతీయ పార్టీలు ఎప్పటికీ తెలంగాణ ప్రయోజనాలను కాపాడలేవని మరోసారి కేంద్ర బడ్జెట్‌తో రుజువైందని గుర్తు చేశారు. ఇతర రాష్ట్రాలనుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు తమ ప్రాంతాలకు నిధుల వరద పారిస్తుంటే, తెలంగాణ ఎంపీలు, నిస్సహాయ మంత్రులు చేతకాని దద్దమ్మల్లా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం, 02-02-2025
2

## 5కే వాకింగ్ లో జిల్లాకు రెండు మెడల్స్

### 40o కేటగిరిలో నరసయ్యకు గోల్డ్, 35o కేటగిరిలో ఆమెర్ కు సిల్వర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో భాగంగా నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎమ్. నరసయ్య, అమీర్ అలీ మెడల్స్ సాధించారు. కేరళ రాష్ట్రంలోని త్రిసూర్ జిల్లా కున్నంగుళంలో జరుగుతున్న మాస్టర్స్ అథెటిక్స్ చాంపియన్షిప్ లో భాగంగా మోస్రా మండలం ఐకెపిలో కమ్యూనిటీ కోఆర్డినేటర్ గా పనిచేస్తున్న ఎం.నరసయ్య 40 ఏళ్ల పై కేటగిరిలో గోల్డ్ మెడల్ సాధించాడు. అదేవిధంగా 35 ఏళ్ల క్యాటగిరిలో ఇంటిగ్రల్ హైస్కూల్లో పిఈటిగా పని చేస్తున్న ఆమీర్ అలీ సిల్వర్ మెడల్ సాధించారు.గత ఐదు సంవత్సరాలుగా మాస్టర్స్ అథ్లెటిక్స్ నేషనల్ లో ప్రాతినిధ్యం వహిస్తున్న నరసయ్య ప్రతి సంవత్సరం సిల్వర్, బ్రాంచ్ మెడల్ సాధించేవాడు. కానీ ఈసారి గోల్డ్ మెడల్ సాధించడం గమనార్హం.

# తెలంగాణ పట్ల బీజేపీకి చిత్తశుద్ధి లేదని తేటతెల్లమైంది

- కాంగ్రెస్, బిజెపి పార్టీలకు 8 మంది చొప్పున ఎంపీలు ఉన్నా సాధించిన నిధులు సున్న
- కాంగ్రెస్ ప్రభుత్వం తన అసమర్ధతను మరోసారి నిరూపించుకుంది
- పసుపు బోర్డుకు గుండు సున్నా
- రైతంగాన్ని మోసం చేసిన కేంద్రం
- కేంద్ర బడ్జెట్ పై స్పందించిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు బిజెపి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలకు 8 మంది చొప్పున ఎంపీలు ఉన్నా సాధించిన నిధులు సున్న అని విమర్శించారు. తెలంగాణ పట్ల బీజేపీకి చిత్తశుద్ధి లేదని ఈ బడ్జెట్ తో తేటతెల్లమైందని, అదే సమయంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తన అసమర్ధతను మరోసారి నిరూపించుకుందని స్పష్టం చేశారు. శనివారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్పై ఎమ్మెల్సీ కవిత స్పందించారు. తెలంగాణకు సంబంధించిన ఏ ఒక్క అంశానికి కూడా బడ్జెట్ లో నిధులు కేటాయించకపోవడం అక్షేపనీయ మన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వకపోవడం, సమ్మక్క సారక్క జాతరకు కూడా జాతీయ హోదా ప్రకటించకపోవడం అనేది తెలంగాణ ప్రజల పట్ల బీజేపీ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని అర్థమైందని స్పష్టం చేశారు. రూ. లక్షా 50 వేల కోట్ల మేర వడ్డీ లేని రుణాలను రాష్ట్రాలకు ఇస్తామని కేంద్రం చెబుతోంది. మరి బడే భాయ్.చోటా భాయ్ అంటూ తిరిగే మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీసం ఆ రుణాల్లో తెలంగాణకు కొంతైనా సాధించే ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు. సుదీర్ఘకాలంగా తెలంగాణ ప్రజలు డిమాండ్ చేస్తున్న ఐఐఎం సంస్థ ఏర్పాటును కేంద్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకోక పోవడం దారుణం అన్నారు. ఉపాధి హామీ పథకానికి గత నాలుగు సంవత్సరాల నుంచి ఒకే మొత్తంలో నిధులు కేటాయిస్తుందని, కనీసం ఈ ఏడాది కూడా ఉపాధి హామీకి నిధులు పెంచకపోవడం శోచనీయ మన్నారు. దీన్ని బట్టి పేద ప్రజల పట్ల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్న విషయం తేటతెల్లమైందని ఎండగట్టారు. బ్రిటిష్ వారి పరిపా లనలో చేనేత పై పన్ను విధించలేదని, కానీ బిజెపి ప్రభుత్వం పన్ను విధించిందని,



దాన్ని రద్దు చేయాలని దేశవ్యాప్తంగా అనేక ఆందోళనలు జరుగుతున్నా కేంద్రం పట్టించుకోకపోవడం దారుణం. రైతాంగం, మహిళా సాధికారత, ప్రజా సంక్షేమం వంటి అంశాలపై కేంద్ర బడ్జెట్ లో ఊసే లేదని విమర్శించారు. విద్యా రంగానికి కేవలం 2.5 శాతం అరకొర నిధులు కేటాయించారని పేర్కొన్నారు. విద్యా రంగానికి కనీసం ఆరు శాతం నిధులు కేటాయించి ఉంటే ఎస్సీ ఎస్టీ బీసీ మహిళ విద్యార్థులకు పూర్తి శాతం స్కాలర్ షిప్ లు ఆస్కారం ఉండేదని అభిప్రాయపడ్డారు.పసుపు బోర్డుకు గుండు సున్నా పసుపు బోర్డు ఏర్పాటు చేశామని గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి ప్రభుత్వం ఒక్క పైసా కూడా కేటాయించకపోవడం పట్ల ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. పసుపు బోర్డు తరహాలోనే పనిచేసే స్పైసెస్ బోర్డు, టీ బోర్డు, కాఫీ బోర్డు, రబ్బర్ బోర్డులకు నిధులు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం. పసుపు బోర్డు కు మాత్రం ఒక రూపాయి కూడా కేటాయించలేదని తెలిపారు. పసుపు బోర్డుకు నిధులు కేటాయించకుండా నిజామాబాద్ రైతాంగాన్ని కేంద్ర ప్రభుత్వం మోసం చేసిందని ధ్వజమెత్తారు. నిధులు లేని పసుపు బోర్డు ఎలా పనిచేస్తుందని, ఏం పరిశోధనలు చేయగలరని ప్రశ్నించారు.

## రిటైర్మెంట్ వయస్సు పెంపు నిర్ణయాన్ని నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ టీచర్ల రిటైర్మెంట్ వయసు 60 నుండి 65 సంవత్సరాలకు పెంచడాన్ని నిరసిస్తూ నిజామాబాద్ నగరంలోని దుబ్బా చౌరస్తాలో పి డి ఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ.., తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం తమ ఇంటిని, తల్లిదండ్రులను కుటుంబాలను వదిలి ఉద్యోగాల కొరకు కష్టపడి చదువుతున్నారన్నారు. యూనివర్సిటీల్లో బోధన, బోధనేతర సిబ్బంది ఖాళీల భర్తీ నోటిఫికేషన్ల కోసం నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారన్నారు. కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యము వహిస్తూ, ఇప్పుడున్న ఉద్యోగుల, యూనివర్సిటీ టీచర్ల రిటైర్మెంట్ వయసు 60 నుండి 65 సంవత్సరాలు వరకు పెంచడం సిగ్గు చేటన్నారు. ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, యూనివర్సిటీలో ఖాళీ పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్లు విడుదల చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలోని ఉద్యోగుల పదవీ విరమణ వయసు 60 ఏళ్లకే పరిమితం చేయాలని, ఖాళీ పోస్టుల భర్తీ కోసం ఉద్యోగ క్యాలెండర్ ను ప్రకటించి, ఎప్పటికప్పుడు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు నాగేష్, నజీర్, రేహాన్, సంతోష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ పరిచిన కేంద్ర బడ్జెట్

### బడ్జెట్లో జిల్లాకు మొండిచెయ్యి

### టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పోరేట్ కంపెనీల అనుకూల బడ్జెట్ అని టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ అన్నారు. ప్రైవేటీకరణను మరింత వేగం చేయడమే ఈ బడ్జెట్ ఉద్దేశం. ఎఫ్డిఐల వాటా వంద శాతంకు పెంచడం ఇన్సూరెన్స్ రంగాన్ని ముఖ్యంగా ఎల్ఐసీ వంటి ప్రభుత్వ ఇన్సూరెన్స్ కంపెనీలను బలహీన పరచడంలో భాగమే. కేంద్ర బడ్జెట్లో దక్షిణ భారతదేశానికి మరోసారి అన్యాయం జరిగింది. ఎన్నికలు జరగబోతున్న రాష్ట్రాలకు బీహార్ ఢిల్లీ వంటి రాష్ట్రాలకు నిధులు వెచ్చించారు. తెలంగాణ రాష్ట్రానికి, ముఖ్యంగా నిజామాబాద్ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగింది.రాష్ట్ర బీజేపీ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఆరుగురు ఎంపీలు ఉన్నా, ఒరిగిందేమీ లేదు. పసుపు బోర్డుకు ప్రత్యేకంగా నిధుల ప్రస్తావన లేదు. సికింద్రాబాద్ నుంచి జిల్లా మీదుగా నాందేడ్ కు అసంపూర్తిగా ఉన్న డబ్లింగ్ పనులకు నిధుల కేటాయింపు లేదు. దేశ నిర్మాణంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న కార్మిక వర్గానికి కనీస ఉపషమన చర్యలు లేవు. వారికి ఉద్యోగ, ఆరోగ్య భద్రతకు భరోసా లేదు. కనీస వేతనాల అమలుపై ఊసే లేదు. నిత్యావసర వస్తువుల ధరల తగ్గింపు లేదు. ఉద్యోగాల భర్తీ, ఉపాధి కల్పనకు చర్యలు లేవు. విద్యారంగ బలోపేతం కోసం ఆశించిన స్థాయిలో నిధుల కేటాయింపు లేదు. కొత్తగా కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థల స్థాపన ప్రస్తావన లేదు.

## ఆత్మీయ సన్మానం..



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జెసిఐ అలుమ్ని క్లబ్ జోన్ 12 వైస్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన సెనెటర్ జిల్కార్ విజయానంద్ ను వారి నివాసంలో జెసిఐ స్ఫూర్తి క్లబ్ అధ్యక్షు రాలు వజ్జ నవనీత,పూర్వ అధ్యక్షుడు జోన్ అధికారి వజ్జా మహేందర్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.కార్య క్రమంలో జోన్ నయన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయా నంద్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో ఒకేషనల్ ఎక్సెలెన్స్ సర్వీస్ అవార్డ్స్



అవార్డుల ప్రధానం చేసిన రోటరీ క్లబ్ డిప్యూటీ గవర్నర్ ఆకుల అశోక్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ ఆధ్వర్యంలో రోటరీ ఒకేషనల్ ఎక్సెలెన్స్ అవార్డులను ప్రధానం చేశారు. స్థానిక బర్కత్పురాలో గల రోటరీ కార్యాలయంలో రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో రోటరీ వోకేషనల్ సర్వీస్ ఎక్సెలెంట్ అవార్డ్స్ ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోటరీ జిల్లా 3150 డిప్యూటీ గవర్నర్ ఆకుల అశోక్ హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రోటరీ అంతర్జాతీయ సంస్థ ప్రతి సంవత్సరం జనవరి మాసంలో రోటరీ ఒకేషనల్ సర్వీస్ ఎక్సెలెంట్ అవార్డ్స్ ప్రధానోత్సవ కార్యక్రమాన్ని అంతర్రాష్ట్ర స్థాయిలో ప్రతి క్లబ్బులు నిర్వహిస్తుందని, దీనిలో భాగంగానే రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమం ద్వారా అవార్డులను అందుకుంటున్న ప్రముఖ వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు, నవ్యభారతి గ్లోబల్ స్కూల్ చైర్మన్ క్యాతం సంతోష్ కుమార్, చింతకుంట అనాధ వృద్ధాశ్రమం బృందానికి, ప్రముఖ యువ బాలిక పైలట్ కుష్బూ సాబు లకు అవార్డ్స్ లని అందజేయడం అభినందనీయం అన్నారు. ఈ అవార్డ్స్ ద్వారా అవార్డు గ్రహీతలకు ప్రోత్సాహం లభించి వారి వారి కార్యాచరణలో మరింత రనిస్తారాని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఆర్. గంగారెడ్డి, కోశాధికారి భరత్ పటేల్, కార్యక్రమా డైరెక్టర్ శ్రీకాంత్ జవహర్, సభ్యులు ఇంగు రాజేశ్వర్, జ్ఞాన ప్రకాష్, రాజ్కుమార్ సుబేదార్, పార్సి రాజేశ్వర్, శ్యామగర్వాల్, జి. రామకృష్ణ, తులసీదాస్ పటేల్, బాబు రావ్, ధన్పల్ శ్రీనివాస్, గోవింద్ జవహర్, జుగల్ సోనీ, సాగర్ మలాని, సుధీర్ గుప్తా, నర్సింగరావు, శ్రీనివాసరావు తదితర సభ్యులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ పూర్తిగా ఉత్తరాది బడ్జెట్ ల ఉంది

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిర్మల సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పూర్తిగా ఉత్తరాది బడ్జెట్ లాగా ఉంది. బీహార్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలకు భారీ కేటాయింపులు చేసి ఆదాయం ఇచ్చే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసారు. నిజామాబాద్ జిల్లా లోని ఆర్మూర్ నుంచి నిర్మల్ మీదుగా ఆదిలాబాద్ వరకు రైల్వే లైన్ కు పైసా ఇవ్వ లేదు. గల్ఫ్ కార్మికుల కోసం పాలసీ ఏర్పాటు చేయలేదు. ఇక ఆర్భాటం చేసిన పసుపు బోర్డుకు నిధులు ఇవ్వలేదు. ఇది పూర్తిగా కార్పొరేట్ శక్తులకు మేలు చేసే బడ్జెట్.

## కేటాయింపులు చేయకపోవడం సిగ్గుచేటు

### ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కార్మిక ప్రజా వ్యతిరేక బడ్జెట్ పార్లమెంట్లో కేంద్ర ఆర్థిక శాఖ మాత్యులు నిర్మల సీతారామన్ పెట్టిన బడ్జెట్లో ఈ దేశంలో కరోనా నుంచి నేటి వరకు కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల వేలాది చిన్న మధ్య తరగతి పరిశ్రమలు మూతబడటంతో లక్షలాది మంది కార్మికులు రోడ్డున పడ్డారని, నాది నిరు ద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దొరకక కుటుంబాలు అల్లాడుతున్న ఈ నేపథ్యంలో పరి శ్రమలను తెరిపించడానికి ఎలాంటి కేటాయింపులు చేయకపోవడం సిగ్గుచేటు అని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య అన్నారు. ప్రధానంగా తెలంగాణ కేటాయింపులు చేయకపోవడం నిజాంబాద్ జిల్లాకు సంబంధించి రైల్వే పనులు ప్రారంభానికి కేటాయింపులు చేయకపోవడం, ఏర్పాటుచేసిన వాటికి సరైన పద్ధతిలో నిదురి కేటాయింపులు చేయకపోవడం ప్రధానంగా కార్మికులకు సంబంధించి వేతనాల పెంపుపై స్పష్టత ఇవ్వక పోవడం, ప్రభుత్వ విధానాల వల్ల పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను అదుపు చేయక పోవడం బాధాకరమన్నారు.ఈ బడ్జెట్ ను ఏఐటీయూసీగా వ్యతిరేకిస్తున్నామని తెలియజేశారు.

## పూర్వ విద్యా శాఖ స్థలాన్ని జిల్లా కోర్టు కేటాయించాలని సమస్యలను పరిష్కరించాలి

### హైకోర్టు న్యాయమూర్థులకు బార్ అసోసియేషన్ విన్నపాలు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కామారెడ్డి జిల్లా బాన్సువాడ మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టుల నూతన భవనాల శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్థులు అలిశెట్టి లక్ష్మి నారాయణ, జె శ్రీనివాసరావు లకు నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి విడివిడిగా రెండు వినతిపత్రాలు అందజేశారు. నిజామాబాద్ జిల్లాకోర్టు ఆవరణానికి అనుకుని ఉన్న ఓల్డ్ విద్యాశాఖ కార్యాలయ స్థలాన్ని న్యాయస్థానం అవసరాల కోసం కేటాయించే విధంగా కృషి చేయాలని కోరారు. పెరిగిన కోర్టుల సంఖ్య,దానికి అనుగుణంగా న్యాయవాదుల, కోర్టుసిబ్బంది కక్షిదారుల వాహనాలు పెరిగి పోవడం వలన జిల్లాకోర్టు ఆవరణ ఇరుకిరుగా మారిపోయి ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతున్నది తెలిపారు. మహిళలపై అత్యాచారాల, హింసను విచారించే ప్రత్యేక న్యాయస్థానం, అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, నిజామాబాద్ ఐదవ అదనపు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు, నిజామాబాద్ ప్రత్యేక పొక్సో కోర్టు జడ్జిల పోస్ట్ లు ఖాళీగా ఉన్న నేపథ్యంలో వాటిని భర్తీ చేయాలని విన్నవించారు. వినతిపత్రాలు స్వీకరించిన హైకోర్టు న్యాయమూర్థులు సానుకూలంగా స్పందించి నట్లు జగన్ తెలియజేశారు. కార్యక్రమంలో బార్ కౌన్సిల్ సభ్యుడు రాజేందర్ రెడ్డి, బార్ కోశాధికారి ఏ. దీపక్, న్యాయవాది ఆరేటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబకలహాలతో వడ్డేపల్లిలో వ్యక్తి ఆత్మహత్య యత్నం..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

కుటుంబకలహాలతో క్షణికావేశంలో ఓవ్యక్తి ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పుఅంటించు కొని ఆత్మహత్య యత్నానికి పాల్పడిన ఘటన ఎడపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకొంది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.ఎడపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి కోల దేవీసింగ్ అనే వ్యక్తి ఇంట్లో కుటుంబీకులతో గొడవపడి క్షణికావేశంలో ఇంట్లో వున్న పెట్రోల్ ను ఒంటిపై పోసుకొని ఆత్మహత్యా యత్నంకు పాల్పడ్డాడు.ఈఘటనలో 50శాతం కు పైగా కాలిన గాయలతో పడి ఉన్న దేవీసింగ్ ను 108 ద్వారా కుటుంబ సభ్యులు నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు.మద్యం మత్తులో దేవీసింగ్ గతంలో రెండుసార్లు ఆత్మహత్యాయత్నం చేశారని మూడవ సారి ఒంటిపై పెట్రల్ పోసుకొని నిప్పంటించుకున్నాడని కుటుంబికులు తెలిపారు. 50శాతంకు పైగా గాయలైన దేవిసింగ్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## వడ్డేపల్లిలో వివాహిత అదృశ్యం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన ఓ వివాహిత గురువారం నుండి కనబడడం లేదని ఎడపల్లి పోలీస్ స్టేషన్ ఇంచార్జి బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు పేర్కొన్నారు. వివరాలిలా ఉన్నాయి.. వడ్డేపల్లి గ్రామానికి చెందిన మొరే రేఖ అనే వివాహిత గురువారం ఇంటి నుండి బయటకు వెళ్లిందని, శనివారం వరకు ఇంటికి తిరిగి రాలేదు.దీంతో మొరేరేఖ భర్త శ్రీనివాస్ శనివారం సాయంత్రం ఎడపల్లి పోలీసులకు పిర్యాదు చేసారు. మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ విజయ్ బాబు తెలిపారు.

TIMES OF VARTHA (02-02-2025)MA_times of varha main (13-2).qxd 2/2/2025 6:01 AM Page 3

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# శాసన మండలి ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**పక్కాగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



శాసన మండలి ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. శాసన మండలి పట్టభద్రులు, ఉ పాధ్యాయ నియోజకవర్గాల ఎన్నికల ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాలతో కూడిన పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నిజామాబాద్ జిల్లాలో చేపట్టిన చర్యల గురించి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సీఈఓ దృష్టికి తెచ్చారు. జిల్లాలో పట్టభద్రులకు సంబంధించి 33 మండలాలలోని 48 పోలింగ్ కేంద్రాల పరిధిలో 30593 మంది ఓటర్లు, ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి 33 పోలింగ్ కేంద్రాల పరిధిలో 3529 మంది ఓటర్లు ఉ న్నారని తెలిపారు. ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలయ్యేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకు న్నామని తెలిపారు.ఎన్నికల కోడ్ పక్కాగా అమల య్యేలా నిరంతర పర్యవేక్షణ జరుపుతూ.ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు సంబంధించి పాటించాల్సిన నిబంధనల గురించి ఎన్నికల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. ఆయా రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు,వాల్ రైటింగ్, జెండాలు, ప్రకటనలను తొలగించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఎక్కడ కూడా ఏ చిన్న అలసత్వానికి సైతం తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అదేవిధంగా ఎం.సీ.ఎం.సీ కమిటీని ఏర్పాటు చేశామని, పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాలలో వచ్చే ప్రసారాలను నిశితంగా పరిశీలన జరిపేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ఆయా రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఎన్నికల ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలకు అనుగుణంగా జారీ చేస్తామన్నారు. ఈ.సీ మార్గ దర్శకాల మేరకు నిఘా బృందాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఎన్నికల నిర్వహణపై అధికారులకు కీలక సూచనలు వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులకు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై కీలక సూచనలు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన తుది ఓటర్ల జాబితాను తప్పిదాలకు తావులేకుండా పక్కాగా రూపొందించాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఈ నెల 7వ తేదీలోపు పరిష్కరించాలని గడువు విధించారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగే పోలింగ్ ప్రశాంత వాతావరణంలో, పూర్తి పారదర్శకంగా జరిగేలా ఏర్పాట్లు చేసుకోవాలని హితవు పలికారు. ఎన్నికల సిబ్బందిని నియమిస్తూ, వారికి శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమయ్యే బ్యాలెట్ బాక్సులను సరిచూసుకోవాలని, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని, ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ జగదాంబ మాత సేవాలాల్ మహారాజ్ మందిరం 19వ వార్షికోత్సవంలో పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండల పరిధిలోని అంకోల్ తండాలో శ్రీ జగదాంబ మాత - సేవలాల్ మహారాజ్ మందిరం 19 వ వార్షికోత్సవము, శ్రీ రామ్ రామ్ మహారాజ్ మందిరం 3వ వార్షికోత్సవ కార్యక్రమానికి శనివారం ముఖ్య అతిథిగా హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వవ్యవసాయసలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బంజారా సేవా సమితి అధ్యక్షులు బాధ్యనాయక్,ఉమ్మడి బీర్కూర్ మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులుదుర్గంశ్యామల ,అంకోల్ తండా నాయక్ గోప్యా నాయక్, ఆలయ కమిటీ అధ్యక్షులు బోడ సవాయి సింగ్, గ్రామస్థులు బాధ్యనాయక్, సక్రూనాయక్, పాల్గొన్నారు.

## ఎడపల్లిలో ఘనంగా గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి మండల కేంద్రంలోని పులి చెరువు వద్ద ఎడపల్లి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గంగామ్మ తల్లి దేవతా విగ్రహ ప్రతిష్టాపనతో పాటు భక్తి కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు గంగపుత్ర సంఘం సభ్యులు తెలిపారు.శనివారం గంగాదేవి దేవతా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా మొదటి రోజున గంగాదేవి అమ్మవారి విగ్రహాన్నిఎడపల్లి గ్రామంలోని ప్రధాన వీధులలో మహిళలు గ్రామస్తులు మంగళహారతులతో ఊరేగింపు నిర్వహించారు.అనంతరం యాగశాల ప్రవేశం,అఖండ దేవారాధన,అంకురార్పణ,గణపతి పూజ పుష్పవనం, నాంది,శక్తి ప్రతిష్ట, అవస్నీత, దేవతవనం, జలాభివనం,అవనిత, దేవతార్చన, ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలను గ్రామ గంగపుత్ర సంఘం పెద్దలతో పాటు మహిళలు యువత, గ్రామ పెద్దలు భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలను నిర్వహించారు.ప్రధాన వీధులలో శోభాయాత్రా అ నంతరం అమ్మవారి విగ్రహంతో పాటు మహిళా భక్తులు గంగమ్మ దేవి ఆలయానికి చేరుకుని ప్రత్యేక మొక్కలు తీర్చుకున్నారు.స్థానిక ఎడపల్లి తాజామాజీ ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు.పాల్గొన్నారు.

## చీరకు నిప్పంటుకుని మహిళ మృతి



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

చీరకు నిప్పంటుకుని మహిళ మృతి చెందిన ఘటన వెలుగు చూసింది. మాక్లూర్ ఏ ఎస్ ఐ నర్సయ్య తెలిపిన ప్రకారం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.మాక్లూర్ మండల పోలీస్ స్టేషన్ పరిధి ముత్యం పల్లి గ్రామానికి చెందిన రాజగల్లు నర్సుబాయి 69 సంత్సరాలు కలిగిన మహిళ, జనవరి 27 నాడు తన ఇంటి ఆవరణలో స్నానానికి నీళ్లు కాచుచుండగా, ప్రమాదవ షాత్తు చీరకు నిప్పంటుకుని గాయాల య్యాయి. చికిత్స కొరక నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.ఐతే చికిత్స పొందుతు శనివారం పిబ్రవరి 2 న,మృతి చెందినట్లు,ఇట్టి విషయమై కేసు నమోదు చేసినట్లు ఎ ఎస్ ఐ నర్సయ్య తెలిపారు

## కబ్జాకోరులపై చర్యలేవీ..

**మున్సిపల్ కమిషనర్ ను నిలదీసిన కాలనీ వాసులు**



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపల్ పరిధిలోని పాత అంగడి బజార్ చౌరస్తాలో ప్రధాన రహదారిపై ప్రభుత్వ స్థలాన్ని మరియు వీరబ్రహ్మేంద్రస్వామి, వెంకటేశ్వర ఆలయాలకు వెళ్లే 18 ఫీట్ల రహదారి ని సైతం కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గతంలో పలుమార్లు దరఖాస్తులు ఇచ్చిన కూడా మున్సిపల్ అధికారులు స్పందించకపోవడంతో శనివారం సుమారు 30 మంది కాలనీ వాసులతో పాటు స్థానిక బిజెపి నాయకులు మున్సిపల్ కార్యాలయం కు వెళ్లి కమిషనర్ ను నిలదీశారు. దేవాలయాల రోడ్డు స్థలంలో కొందరు కొఖలు, డబ్బాలు వేసి పూర్తిగా కజ్బా చేశారు. వీటిని తొలగించాలని శనివారం కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ ను హెచ్చరించారు. తక్షణమే చర్యలు తీసుకోకుంటే మున్సిపలిటి ముందు ధర్నా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రి ఏజెన్సీ నిర్వాహకులపై జిల్లా కలెక్టర్‌కు ఏఐటియుసి నాయకుల ఫిర్యాదు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



కామారెడ్డి జిల్లా. ఎల్లారెడ్డి బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికుల ఐదు నెలలు అవుతున్న చెల్లించలేని ఎల్లారెడ్డి గణేష్ ఏజెన్సీ ,బాన్సువాడ వీరభద్ర ఏజెన్సీలలపై కామారెడ్డి జిల్లా కలెక్టర్గారు చర్య తీసుకోవాలి. అదేవిధంగా వైద్య విధాన పరిషత్ అధికారులు చర్యలు తీసుకోవాలని నిరసన కార్యక్రమాలు ధర్నా నిర్వహిస్తే కార్మికుల పై కక్ష సాధింపు చర్యలు పాల్పడుతున్నారని సీనియర్ ఎఐటియుసి రాష్ట్ర నాయకులు మాజీ విఎల్నర సింహారెడ్డి ,ప్రముఖ న్యాయ వాది ఆయన కాంట్రాక్టర్లను డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము వారికి రావాల్సిన జనవరి నాటికి ఐదు నెలల వేతనాలు ఇవ్వాలని వేతనాలు ఇవ్వమంటే పనిల నుండి తొలగి స్తామని కాంట్రాక్టర్లు బెదిరించడం జరుగుతుందని కార్మికులను తొలగిస్తే కలెక్టర్ ఆఫీసు ముందు రిలే దీక్షలు అన్ని ఆసుపత్రుల కార్మికులు పాల్గొంటారని ఆయన అన్నారు. ఇప్పటికైనా 60 ప్రకారం వేతనాలు 15600 ఇవ్వాలి కానీ కాంట్రాక్టర్ కార్మికు లకు 11 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుంది. మిగతా డబ్బులు 3 600 పిఎఫ్ ,ఈఎస్ఐ, సౌకర్యంపై చెల్లిస్తున్నామని చెప్పడం జరుగుతుంది. అదనంగా వెయ్యి రూపాయలు కార్మికుల నుండి శ్రమదోపిడి చేస్తున్నారు. వీరి పైన చర్యలు తీసుకోకుండా కార్మికులపై ఆందోళన చేస్తే సస్పెండ్ చేయడం సరైనది కాదని, కార్మికులకు ఐదు నెలల వేతనాలు లేక ఆస్పత్రి ముందు ఆందోళన చేయడం జరిగిందని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించాలని ఆయన అన్నారు. కార్మికులు అద్దెకిరాయి కట్టలేక ,స్కూల్ ఫీజులు, కిర నం సామాన్లు లేక ఇతర సరుకులు లేక అప్పుల పాలై అప్పుల ఉబ్బిలం చిక్కుకున్నారని ఆయన అన్నారు. ధర్నా చేసిన కార్మికులను వెంటనే వీధిలోకి తీసుకోవాలని, అలాగే కార్మికులకు బకాయి వేతనాలు వెంటనే సెక్యూరిటీ గార్డ్ ఇతర కార్మికులకు ఐదు నెలల బకాయి ఉన్న వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర సీనియర్ నాయకులు వీఎల్ నరసింహ రెడ్డి , జిల్లా అధ్యక్షులు ఏఐటీయూసీ పి. బాలరాజు , మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎల్. దశరథ్ , మున్సిపల్ జిల్లా అధ్యక్షులు ఎం. లక్ష్మణ్ , తోపాటు తదితరులు, పాల్గొన్నారు.

## శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయాన్ని దర్శించుకున్న పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో అమ్మవారిని శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వవ్యవసాయసలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ,పోచారం శంభు రెడ్డి. అనంతరం బాన్సువాడ పట్టణం నుండి శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయం( బాసర )కి వెళ్ళుతున్న సరస్వతి స్వాముల మహా పాదయాత్రను పట్టణంలోని సరస్వతి ఆలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు.ఈ పూజ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## దామరంచ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన



**విద్యార్థి నాయకులు మావురం శ్రీకాంత్**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండల పరిధిలోగల దామరంచ ఉన్నత పాఠశాలలో తెలంగాణ స్టూడెంట్ పరిషత్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ శనివారం మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. తదుపరి విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ పదవ తరగతి విద్యార్థులు విద్యార్థినిలు వచ్చే విద్యా సంవత్సరంకు గాను 100% ఉత్తీర్ణతతో మెరుగైన ఫలితాలను సాధించాలని ,ఉపాధ్యాయులను అనుసరిస్తూ మంచి క్రమశిక్షణ అలవర్చుకోవాలని విద్యార్థులతో చెప్పడంజరిగింది.ఈకార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనపరిచిన ఆదర్శ పాఠశాల విద్యార్థినీలు



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థినీలు రాష్ట్రస్థాయిలో ఇంగ్లీష్ సబ్జెక్టు సంబంధించి జరిగిన ఎలక్యూషన్ పోటీలో ప్రతిభ కనబరిచారు. ఆకుల సంజన మొదటి స్థానంలో నిలువగా ఇంగ్లీష్ ఒలంపియాలో ఆరే సంజన ద్వితీయ స్థానంలో నిలిచారని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ రాజారెడ్డి తెలిపారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు వారిని అభినందించారు.

**ఇబ్రహీంపేట్ గ్రామ పెద్దలతో కలిసి ఎమ్మెల్యే పోచారంని కలిసిన**

## గ్రామ మాల మహానాడు కమిటీ సభ్యులు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలం ఇబ్రహీంపేట్ గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ మాలేపు నారాయణ రెడ్డి, రాజి రెడ్డి, సాయిలు యాదవ్, బండి పండరిలతోకలసి బాన్సువాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నెర్రె నర్సింలు ఆధ్వర్యంలో ఇబ్రహీంపేట్ గ్రామ మాలమహానాడు అధ్యక్షులు మాదరి శివయ్య, కోశాధికారి చెట్లూరి చిన్న సాయిలు, ప్రధాన కార్యదర్శి పాశం భూమయ్య లు శనివారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అంబేద్కర్ విగ్రహం నిర్మాణపనులను బాన్సువాడ శాసనసభ్యులు వ్యవసాయ ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు.ఈకార్యక్రమంలో మన్నే నాగభూషణం, మాల మహానాడు గ్రామ ఉపాధ్యక్షులు చెట్లూరు పెద్ద సాయిలు, బ్యాగరి మొగులయ్య ,కమిటీ సలహాదారు లు పోతురాజు జలయ్య గుప్త, సాయిలు, పాల్గొన్నారు.

TIMES OF VARTHA (02-02-2025)MA_times of varha main (13-2).qxd 2/2/2025 6:01 AM Page 4



# వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమానికి కదలి రావాలి

### ఎంఆర్పీయస్ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జి బంగారు రవి మాదిగ....



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

హైదరాబాద్ లో ఈ నెల 7 వ తేదీన జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమానికి ప్రతీ మాదిగ జాతి బిడ్డ కదిలిరావాలని ఎంఆర్పీయస్ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జి బంగారు రవి మాదిగ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీర్కూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని కిష్టాపూర్, చించోల్లి, అన్నారం గ్రామాలాలో ఎస్సీ వర్గీకరణ ఆవశ్యకత, ముప్పై ఏండ్ల మంద కృష్ణ మాదిగ పోరాటం, చివరి దశకు చేరిన ఎస్సీ వర్గీకరణ ఉద్యమం, వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన చివరి దశకు చేరిందని, దానికోసం ఈ నెల 7 వ తేదీన ఎంఆర్పీయస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మ శ్రీ మంద కృష్ణమాదిగ ఆధ్వర్యంలో జరుగుతున్న వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమానికి ప్రతీ మాదిగ బిడ్డ విచ్చేయాలని అన్నారు. మంద కృష్ణ మాదిగ ముప్పై ఏండ్ల పోరాట ఫలితంగా వర్గీకరణ సాధ్యమైందని, వర్గీకరణకు అన్ని రాజకీయ పార్టీలు, సమాజంలోని అన్ని వర్గాలు, అన్ని కులాలు అనుకూలంగా ఉన్నాయని, కేవలం మాలల్లోని కొంతమంది స్వార్థపరులు మాత్రమే వర్గీకరణను వ్యతిరేకంగా వ్యవహరించడం సిగ్గుచేటని విమర్శించారు. వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమానికి నియోజకవర్గం లోని ప్రతీ మండలం నుండి ప్రతీ గ్రామం నుండి ప్రతీ ఇంటి నుండి మాదిగ జాతి బిడ్డలు తరలిరావాలని, దీని కోసం మాదిగ మేధావులు, మాదిగ ఉద్యోగులు సహకరించాలని అయన కోరారు. కార్యక్రమంలో ఎంఆర్పీయస్ మండల అద్యక్షులు గంగాధర్ మాదిగ, వీరేశం మాదిగ, దత్తు మాదిగ, సాయిలు మాదిగ, గంగారం మాదిగ, పురుషోత్తం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలి



**టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:**

చలో హైదరాబాద్ ఫిబ్రవరి 7న ఎస్సీ వర్గీకరణ అమలుకై లక్ష డప్పులు వేల గొంతుకలు మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన ర్యాలీ ప్రారంభం హైదరాబాదులో ఎల్బీ స్టేడియం నుండి పెద్ద అంబెద్కర్ విగ్రహం వరకు మాదిగ బిడ్డలందరూ బాన్సువాడ నియోజకవర్గం నుండి మాదిగల అందరూ ఏకమై ప్రతి ఒక్క మాదిగ బిడ్డ డప్పు సంకకు వేసుకొని అందరూ వెళ్లి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జి సోంపుర్ కే పోచీర పిలుపు ఇవ్వడం జరిగింది. మందకృష్ణ మాది ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వంపై మాలలపై విజయవంతం తప్ప లేదా చావు డబ్బా అదే రోజు మనమందరం వెళ్లి సావు డప్పు అవసరం ఉంది. కాబట్టి మన జాతిపై జరుగుతున్న అన్యాయాన్ని ప్రతి ఒక్కరు పసి కట్టాలి ఎన్ని రోజులు మనపై మాలలు మన పేరు చెప్పుకొని ఉద్యోగాలు వారికి దక్కే విధంగా రిజర్వేషన్లు ఫలాలు అనుభవిస్తున్నారు. కాబట్టి మన మాదిగ జనాభా దామాషా ప్రకారం మన వాట మనకు కావాలని గత 30 సంవత్సరాల నుండి మందకృష్ణ మాదిగ ఉద్యమాలు చేస్తూ, సుప్రీంకోర్టు తీర్పు ఆగస్టు 1న వెలువడిన సందర్భంగా కొంతమంది మాలలు సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వాన్ని దగ్గర చెంచాగిరి మాలల సింహ గర్జన పేరుతో రాష్ట్ర ప్రభుత్వంపై లాబింగ్ చేస్తూ ఈ విధంగా చేస్తున్నారు . ఇందులో ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వం వెంబడి మాదిగలకు ఎస్సీ వర్గీకరణ 59 కులాల అన్నగారిన వర్గాల బిల్లును అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టాలని మాదిగల డిమాండ్. లేనియెడల రాష్ట్ర ప్రభుత్వం పైన గాని మాలల పైన గాని ఫిబ్రవరి 7న అదే రోజు చావు డబ్బు కొడతామని హెచ్చరిస్తున్నాం. డిమాండ్ చేస్తున్నాం. అదే గనక ఎస్సీ వర్గీకరణకు అనుకూలమైన ప్రకటన చేస్తే మాదిగలందరూ హైదరాబాద్లో కళాకారులతో దప్పులతో విజయోత్సవ ర్యాలీని దప్పులతో కళాకారులతో ప్రదర్శన ఉంటుందని చెప్పడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భూమయ్య, బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జి సోంపుర్ కే. పోచీరం, మండల అధ్యక్షులు గొంటి నవీన్, జిల్లా నాయకులు అద్దంకి లింగన్న ,అబ్బయ్య, సాలూర మండల అధ్యక్షులు పూరి శంకర్, మనోహర్ ,రేని సాయిలు, శ్వేత నగర్ సంజీవ్, గ్రామ అధ్యక్షులు నర్సింలు, తదితరులు, పాల్గొన్నారు.

# ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లా కేంద్రంలోని మంచిర్యాల పట్టణంలోని లక్ష్మీ నగర్ కాలనీలో శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవ సంఘం ఆధ్వర్యంలో శనివారం పద్మశాలీ ల ఆరాధ్య దైవం, ఋషి భక్త మార్కండేయ, మహా ఋషి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా భక్త మార్కండేయ చిత్ర పట్టణానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సంఘం నాయకులు మాట్లాడుతూ, శ్రీ భక్త మార్కండేయని ఆశీస్సులతో పద్మశాలీలు యాచించే స్థాయి నుండి శాసించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.రాజకీయాలకు అతీతంగా పద్మశాలీలు ఏకమై రాజ్యాధికారంలో భాగస్వామ్యం కొరకు పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం తెలంగాణ ఉద్యమకారుడు,జిల్లా బీసీ జేఏసీ నాయకుడు,భక్త మార్కండేయ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, పద్మశాలి సంఘం నాయకులు,బీసీ జేఏసీ జిల్లా వడ్డేపల్లి మనోహర్,ఉపాధ్యక్షులు బూర్ల జ్ఞాని,ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆడిచర్ల రాజేశం,జాయింట్ కార్యదర్శి అంకం చంద్రయ్య,నాయకులు శేఖర్,బూర్ల దామోదర్, మామిడాల సత్యనారాయణ,వి నరసింగరావు,బిసి సంఘాల నాయకులు గోపతి లక్ష్మణ్, బిల్ల రాజయ్య లు పాల్గొన్నారు.

# మైసమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లాలోని మందమర్రి మండలం బొక్కలగుట్ట ప్రాంతంలో ఫిబ్రవరి 14 నుండి జరిగే గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో జాతర కమిటీ ప్రతినిధులతో కలిసి జాతర వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 14, 15, 16 లలో జరిగే మైసమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలని తెలిపారు.జాతరకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని,భక్తుల భద్రతల పరిరక్షణ దిశగా బందోబస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయక్ పోడ్ హక్కుల పరిరక్షణ ప్రతినిధులు పెద్ది భార్గవ్,గంజి రాజన్న,ఆదివాసీ సాంస్కృతిక కళాభివృద్ధి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మేస్నేని రాజన్న, మనుమతుల కుమార్ లు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలి



- సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్
- సంఘం బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలి
- సంఘానికి సభ్యత్వం నమోదు కీలకం
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

**టైమ్స్ ఆప్ వార్త సూర్యపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)**

తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో టిడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టు సంఘం సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలపై త్వరలో ఉద్యమాలు తప్పవని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. రాబోయే రోజుల్లో జర్నలిస్టులకు మరిన్ని గడ్డు పరిస్థితులు వస్తాయని, ఈ విషయంలో జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. సమస్యలపై పోరాటాలు చేసేందుకు ఫెడరేషన్ నాయకత్వం సిద్ధం కావాలని సూచించారు. శనివారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన ఫెడరేషన్ స్థానిక ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాను రాను జర్నలిస్టుల హక్కులు హరింపబడుతున్నాయని, పాలకులు ఏ ఒక్క సమస్యను పరిష్కరించకుండా దాటవేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలో కొనసాగిన గత ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను పూర్తిగా విస్మరించి తీరని అన్యాయం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులు ఇవ్వలేక పోయిందని, జీవో 239 సమీక్ష పేరుతో కమిటీ వేసి కాలయాపన చేస్తుందని విమర్శించారు. రాబోయే ఒకటి, రెండు నెలలు జర్నలిస్టులకు కీలకమని, ఎందుకంటే అక్రెడిటేషన్ కార్డులను బాగా తగ్గిస్తారనే ప్రచారం జరుగుతోందని అన్నారు. అక్రెడిటేషన్లు తగ్గిస్తే ఊరుకునేది లేదని, రాష్ట్రవ్యాపితంగా ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, పెన్షన్ స్కీం, హెల్త్ కార్డులు, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీలు, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర డిమాండ్ల సాధనకై ఫెడరేషన్ ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు చేయాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఫెడరేషన్ బలోపేతానికి ప్రతి జిల్లా, నియోజకవర్గాల్లో జర్నలిస్టులంతా కలిసిరావాలని,ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని కోరారు.ఈ సమావేశంలో ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా సంయుక్త కార్యదర్శి వంగాల వెంకన్న, రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు జి.జమున, ఓరుగంటి సుభాష్ ,పోతరాజు వెంకన్న,వై.అశోక్.ఎ.రాములు,పి.శశి,జి.క్రాంతి వై.యాకసామి, పాల్గొన్నారు.

# న్యాయస్థానాలు దేవాలయాలతో సమానం



**టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ:**

న్యాయస్థానాలు దేవాలయాలతో సమానమని ఇక్కడ బాధితులందరికీ న్యాయం జరుగుతుందని హైకోర్టు న్యాయ మూర్తులు శ్రీనివాసరావు, లక్ష్మీ నారాయణ లు పేర్కొన్నారు. బాన్సువాడ పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్ట్ ,ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ నూతన భవన నిర్మాణానికి శనివారం వారు శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కోర్టు పరిధిలో పెండింగ్లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, బాన్సువాడ జడ్జి టిఎస్పి భార్గవి, డిఎస్పి సత్యనారాయణ, బాన్సాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీ నారాయణమూర్తి ,ర్యాల మోహన్ రెడ్డి ,తోపాటు న్యాయవాదులు, తదితరులు, పాల్గొన్నారు.

# నూతన వస్త్రాధారణ మహోత్సవంలో పాల్గొన్న కాసుల బాలరాజు



**టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:**

బాన్సువాడ నియోజకవర్గం రుద్రూర్ మండలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్త యోగేష్ కుమార్తె నూతన వస్త్రధారణ మహోత్సవంలో శనివారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు, అభినందనలు, తెలియజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూనిపూర్ రాజిరెడ్డి తోపాటు యోగేష్ కుటుంబ సభ్యులు, తదితరులు, ఉన్నారు.

# బాన్సువాడ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ కు సన్మానం



**టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ:**

బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఐదు సంవత్సరాలు పదవిలో ఉండి పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాలు పంచు కున్న షేక్ జుబేర్ పదవీకాలం పూర్తి కావడంతో ఆయనకు శనివారం బారాస నాయకులు ఘనంగా సన్మానించారు. జుబేర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కావడంతో ఆ పార్టీ నాయకులు శాలువా, పుష్పగుచ్ఛంతో ఆయనను సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం బాన్సువాడ పట్టణానికి ఆయన పదవీకాలంలో చేసిన సేవలు గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో బారాస నాయకులు మోచి గణేష్, శివకుమార్ సూరి, సాయిలు, గౌస్, గోపి, సంజయ్, శంకర్, తదితరులు, పాల్గొన్నారు.

# జిల్లా సహకార అధికారితో సమావేశమైన టీఎన్జీవో నేతలు



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లాలోని నస్పూర్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో టిఎన్జీవో నేతలు జిల్లా సహకార అధికారి డాక్టర్ సంజీవ రెడ్డితో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఇటీవల గౌరవ డాక్టరేట్ పొందిన జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనకు టీఎన్జీవో నూతన డైరీ ని అందజేశారు. ఈ సందర్భంగా సహకార అధికారి డాక్టర్ సంజీవరెడ్డి మాట్లాడుతూ, ఎల్లవేళలా సహాయక సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, సభ్యులు ప్రసాద్, సురేందర్, ఇక్బాల్, హనుమంత్ రెడ్డి, వెంకటరమణ, రాజేశ్వర్ లు పాల్గొన్నారు.

# ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు..

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**



మండల పరిధిలోని నాగులవంచ గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్య దర్శి బి చిరంజీవి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బంది ముమ్మరంగా పారి శుధ్య పనులు నిర్వహించుచున్నారు. ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు చెత్త చెదారమును తొలగించు చున్నారు. బస్టాండ్ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుతున్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
02-02-2025


# బహిరంగ ప్రదేశాలలో మద్యపానంపై నిషేధం కొనసాగింపు

- అనుమతి లేని డ్రోన్ డిజె సౌండ్స్ పై సైతం
- కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు
- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్(ఐజి)

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల,పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్,ఐపీఎస్(ఐజి) శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామన్నారు. మద్యం సేవించి వీధుల్లో, రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించిందని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడం తోపాటు ప్రజల భద్రత,రక్షణ కోసం నిషేధాజ్ఞలపై నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు ఫిబ్రవరి 01,2025 నుండి మార్చి 01,2025 వరకు కొనసాగుతాయన్నారు.పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం సైతం ఉందని తెలిపారు.నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్)223,హైదరాబాద్ నగర పోలీస్ చట్టం,1348 ఫసలీ నిబంధనలను అనుసరించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.అదేవిధంగా డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలను సైతం పొడగింపు ఉత్తర్వులు జారీ చేశామని తెలిపారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించామన్నారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల్ వినియోగిస్తున్నారని, అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే, సంబంధిత డివిజన్ ఏసిపి ల నుండి అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో నిబంధనలు ఉన్నాయన్నారు. ఈ నిషేధాజ్ఞలు సైతం ఫిబ్రవరి 01,2025 నుండి మార్చి 01,2025 వరకు కొనసాగుతాయన్నారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం సైతం ఉందని తెలిపారు. నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్)223, హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి చట్టపరమైన చర్యలు తీసుకుంటా మన్నారు. అదే విధంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపెల్లి మంచిర్యాల్ జోన్ పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7(1),2016 యాక్ట్, 22(1)(ఏ) నుండి 22(2)(ఏ)(బి), 22(3) సుటి పోలీస్ యాక్ట్, 1348 నెంబర్ 9 ఫసలీ సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం ఫిబ్రవరి 01, 2025 ఉదయం 6 గంటల నుండి మార్చి 01, 2025 ఉదయం 6 గంటల వరకు అమలులో ఉంటుందన్నారు. ఈ సెక్షన్లో ప్రకారం రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదని తెలిపారు. అటువంటి కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీసు అధికారులను తప్పనిసరి తీసుకోవాలని సూచించారు. బంద్ ల పేరిట వివిధ కారణాలు చూపుతూ, బలవంతంగా వివిధ సంస్థలు మూసివేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురి చేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. శాంతిభద్రత పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు.

# ఐటీ పేరా నిలువు దోపిడికి గురవుతున్న కార్మికులు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ప్రకృతికి విరుద్ధంగా, భూ అంతర్భాగంలో సరైన గాలి వెలుతురు లేక ఎన్నో ఇబ్బందుల్లో పనిచేస్తూ దేశానికి వెలుగునిస్తున్న సింగరేణి కార్మికులు ఆదాయపన్ను పేరా నిలువు దోపిడీకి గురవుతున్నారని సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఎంఎస్) కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు పార్వతి రాజిరెడ్డి, ఏరియా ఉపాధ్యక్షుడు జె శ్రీనివాస్ లు ఘాటుగా విమర్శించారు. శనివారం ఏరియాలోని ఆర్కే ఓసిపి వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, నేడు బడ్జెట్ డే సందర్భంగా సింగరేణి కార్మికులకు ఆదాయ పన్ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బొగ్గు గని కార్మికులు వారి జీవితాలను నలుపు చేసుకొంటున్నారని, వారికి ఐటి నుండి మినహాయింపు ఇవ్వకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చాక అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ సింగరేణి కార్మికులను సరిహద్దులో సైనికులతో పోల్చుతూ, బొగ్గు గని కార్మికులకు ఆదాయ పన్ను రద్దు చేస్తానని పదేళ్లు మభ్యపెట్టి, అదే బొగ్గు గని కార్మికులు కన్నెర చేస్తే ఓడిపోయారని గుర్తు చేశారు. మారిన ప్రభుత్వంలో సైతం సింగరేణి కార్మికుల పట్ల వైఖరిలో ఎలాంటి మార్పు లేదని, ఐటి మాఫీ గురించి ఊసే తీయడం లేదన్నారు. ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో సైతం ఆదాయపన్నులో అంకెల గారడీ మాత్రమే మిగిలిందన్నారు. ఎంతమంది కార్మికులు 12 లక్షల లోపు ఆదాయం ఉన్నవారుంటారని ప్రశ్నించారు. 12.75 లక్షలకు టాక్స్ ఉండదు కానీ 13లక్షలు ఉన్న 75 వేల టాక్స్ పడుతుందని, 13 లక్షల ఆదాయం దాటిన వారి టాక్స్ లో పెద్ద మార్పు ఏమి ఉండదని, 80 శాతం సింగరేణి కార్మికులకు ఐటి యధావిధిగా ఉంటుందని స్పష్టం చేశారు. సింగరేణి కార్మికులందరినీ ఆదాయ పన్ను మినహాయించాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికుల మూడు నెలల వేతనాన్ని అన్యాయంగా ట్యాక్స్ రూపంలో ప్రభుత్వ లాక్కు ఉంటుందని మండిపడ్డారు. కనీసం కోలిండియా మాదిరి పెర్క్స్ పైన ఆదాయపన్ను రద్దు చేయించడంలో గెలిచిన సంఘాలు సింగరేణిలో విఫలమయ్యారని విమర్శించారు. ఇప్పటికైనా సింగరేణిలో అన్ని సంఘాలు ఏకతాటిపైకి వచ్చి, ఆదాయపన్ను రద్దుకై తీవ్ర ఆందోళన చేసి, కార్మికులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. సింగరేణి కార్మికుల చెమట రక్తాన్ని టాక్స్ రూపంలో తదుపరి జీఎస్టీ రూపంలో ఆదాయాన్ని రెండుసార్లు దాదాపు సగం కంటే ఎక్కువ దోచుకోవడమేంటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్ర శ్రీనివాస్ రెడ్డి, చొప్పరి రామస్వామి, ప్రభాకర్ లు పాల్గొన్నారు.

# వేసవి విద్యుత్ డిమాండ్ మేరకు థర్మల్ కేంద్రాలకు బొగ్గు సరఫరా చేయాలి

- రోజుకు 2.6 లక్షల టన్నులకు తగ్గకుండా ఉత్పత్తి, రవాణా జరగాలి
- 17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలి
- నాణ్యత, రక్షణతో కూడిన ఉత్పత్తికి ఏరియా జీఎంలు చర్యలు తీసుకోవాలి : సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ ఆదేశం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు ప్రతీ రోజూ 2.6 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని సంస్థ సీఎండీ ఎన్ బలరామ్ ఆదేశించారు. రోజుకు కనీసం 17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ను తొలగించాలని, తద్వారా బొగ్గు ఉత్పత్తిని పెంచుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. వేసవి సమీపిస్తోండటంతో దేశంలో విద్యుత్ డిమాండ్ పెరుగుతోందని. దీన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని ఏరియాలు సైతం ప్రణాళికాబద్ధంగా ఉత్పత్తిని పెంచాలన్నారు. కర్ణాటక పవర్ కార్పోరేషన్ లిమిటెడ్ నుంచి వస్తున్న డిమాండ్ మేరకు రోజుకు 11 రేకులకు తగ్గకుండా బొగ్గు సరఫరా చేయాలని, అలాగే సింగరేణి తో ఇంధన సరఫరా ఒప్పందాలు ఉన్న అన్ని విద్యుత్ కేంద్రాలకు తగినంత బొగ్గును సరఫరా చేయాలని స్పష్టం చేశారు. బొగ్గు సరఫరా విషయంలో రైల్వే విభాగంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. కొత్తగూడెం ఏరియా మెరుగైన ఉత్పత్తి సాధించడంపై ఏరియా అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. లక్ష్యాల సాధనలో వెనుకబడి ఉన్న ఏరియాలు పుంజుకొని పనిచేయాలన్నారు.బొగ్గు ఉత్పత్తి సాధనలో నాణ్యతకు, రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నాణ్యమైన బొగ్గును మాత్రమే వినియోగదారులకు సరఫరా చేయాలని, అలాగే ప్రతీ కార్మికుడు సైతం స్వీయ రక్షణ పాటించేలా అవగాహన కల్పించాలని సూచించారు. నాణ్యత, రక్షణ విషయంలో ఏరియాలోని అన్ని స్థాయిల అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో కో ఆర్డినేషన్ జిఎం ఎస్డి ఎం సుభానీ, మార్కెటింగ్ జిఎం రవి ప్రసాద్, సిపిపి జిఎం మనోహర్, అన్ని ఏరియాల జిఎం లు, కార్పోరేట్ జిఎం లు పాల్గొన్నారు.

# కుంభమేళాలో నాగ సాధువులకు మరకత శివాలయ చరిత్రను వివరించిన

ఆల్ ఇండియా ప్రచారం కమిటీ చైర్మన్



టైమ్స్ ఆఫ్ వార్త,శంకర్‌పల్లి

ఉత్తరప్రదేశ్ ప్రయాగ్ రాజ్ లో 144 సంవత్సరాల మహా కుంభమేళా జరుగుతుంది. ఈ సందర్భంగా శంకర్పల్లి మండలం చిందిప్ప గ్రామ బ్రహ్మసూత్ర మరకత శివాలయ ఆల్ ఇండియా ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు స్వామి కుంభమేళాకు వెళ్లారు. శనివారం అక్కడ ఉన్న నాగ సాధువులను మర్యాదపూర్వకంగా కలిసి మరకత శివాలయ చరిత్రను వివరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించి, ఆలయ చరిత్ర పుస్తకాన్ని అందజేశారు.

# గ్రామ పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు సన్నద్ధంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్




మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

రాబోయే గ్రామ పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత పై స్థానిక సంస్థల, రెవిన్యూ అదనపు కలెక్టర్ లు లెనిన్ వత్సల్ టొప్పో, వీరబ్రహ్మాచారి లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలకు త్వరలో నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో ఎంపీటీసీ పరిధి చెక్ చేసుకోవాలని, ఎంపిడీఓ లు ఈ అంశం పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. మండల స్థాయిలో అందుబాటులో ఉన్న సిబ్బంది ఎన్నికల సమయంలో ఏ బాధ్యతలను నిర్వర్తించాలో స్పష్టమైన ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. ఎన్నికలు వస్తే చేయాల్సిన పనులను మండల పంచాయతీ అధికారి, ఎంపిడిఓ కలిసి లిస్ట్ ఔట్ చేసుకోవాలని, ప్రతి పనికి ఒక అధికారికి బాధ్యతలు అప్పగించాలని, అవసరమైన సిబ్బంది, మెటీరియల్ వివరాలు అందించాలని కలెక్టర్ సూచించారు.అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికలు, స్థానిక సంస్థ ఎన్నికలు వేరువేరుగా ఉంటాయని, స్థానికత పరిస్థితుల ఆధారంగా పోలింగ్ కేంద్రాలను విభజించాలని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల వ్యయ పరిశీలనకు అవసరమైన బృందాలు ఏర్పాటు చేసుకుని సన్నద్ధంగా ఉండాలని అన్నారు.ఈ సమావేశంలో డిపిఓ హరిప్రసాద్, జడ్పీ సీఈవో పురుషోత్తం, సి.పి.ఓ సుబ్బారావు, డి.ఈ.ఓ డాక్టర్ రవీందర్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్ రాములు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టు రామచంద్రు తండ్రి బిక్షం దశ దిన కర్మకు హాజరైన తోటి జర్నలిస్టులు

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సంఘం సభ్యుల



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

ఈరోజు తుంగతుర్తి మండలం తూర్పు గూడెం గ్రామంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జర్నలిస్టు పోలేపాక రామచంద్ర తండ్రి పెద్దకర్మలో పాల్గొన్నతుంగతుర్తి టిడబ్ల్యూజేఎఫ్ సంగం జర్నలిస్టులు ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ వంగాల వెంకన్న, కో కన్వీనర్ పల్లా సత్యనారాయణ, అబ్బ గాని వేణు, షేక్ జానీ, ఓరుగంటి సుభాష్, పోతరాజు వెంకన్న, యాకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ స్మైల్ విజయవంతం

కమిషనరేట్ పరిధిలో 88 మంది బాలలకు విముక్తి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రామగుండం పోలీస్ కమీషనరేట్ వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్- కార్యక్రమం పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీస్ అధికారులు, సిబ్బంది, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్, వివిధ శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్ విజయవంతం గా ముగిసిందని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్, ఐజి శనివారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించి, తప్పిపోయిన, వదిలివేయబడిన, వివిధ రకాల బాల కార్మికులు కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హెూటళ్లలో, వివిధ కంపెనీ లలో పనిచేస్తూ, రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాలకార్మికులుగా ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి, వారికి అప్పగించడం, లేదా స్టేట్ హెూమ్ కు పంపించడం జరుగుతుందన్నారు. దానిలో భాగంగా కమీషనరేట్ పరిధిలో ప్రతి డివిజన్ పరిధిలో ఒక ఎస్ఐ, నలుగురు సిబ్బందిని నియమించి, టీం లు ఏర్పాటు చేసి, ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి, విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. జనవరి 1, 2025 నుండి జనవరి 31 వరకు ఆపరేషన్ స్మైల్-11 కార్యక్రమాన్ని కమీషనరేట్ వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించడం జరిగిందనీ, దానిలో కమీషనరేట్ పరిదిలో 88 మంది బాల బాలికలను గుర్తించడమైనదని తెలిపారు. పెద్దపల్లి జిల్లా పరిదిలో బాలురు-11, బాలికలు - 03 మొత్తం - 14 మంది, 02 కేసులు నమోదు చేసి, 04 బాల కార్మికులను విముక్తి చేసి, పాఠశాలలో చేర్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా మంచిర్యాల జిల్లా పరిదిలో బాలురు-55, బాలికలు - 19 మొత్తం -74 మంది, 01 కేసు నమోదు చేసి, 02 బాలకార్మికులని బాలకార్మికులని విముక్తి చేసి పాఠశాలలో చేర్పించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సిపి ఎం శ్రీనివాస్ ఐపిఎస్, ఐజి మాట్లాడుతూ, బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలల హక్కులను, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం జరుగుతుందనీ, అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్న, ఎక్కడైనా పనిచేసిన, తప్పిపోయిన వదిలివేయబడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 (చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్) వారికి, డైల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వగలరనీ సూచించారు. బాలకార్మికులుగా పెట్టుకున్న వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పోలీస్ శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ విజయవంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని ఆయన అభినందించారు.

# విద్య రంగానికి 30శాతం నిధులు కేటాయించాలి

పిడిఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీకాంత్ డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

పార్లమెంట్ లో నేడు ప్రవేశపెట్టిన బడ్జెట్ లో విద్యారంగానికి కేవలం1.28 లక్షల కోట్లు కేటాయించడం విద్యపై కేంద్ర ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా ఉందో మనం అర్థం చేసుకోవాలని, విద్య రంగానికి 30శాతం నిధులు కేటాయించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్యూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీకాంత్ శనివారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ బడ్జెట్ వల్ల పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు విద్యను దూరం చేసే పరిస్థితి ఉందని విమర్శించారు. ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే పరిస్థితి ఉందని, కార్పొరేట్లకు వత్తాసు పలికే బడ్జెట్ కేటాయించారని ఆరోపించారు. విద్యార్థులు చదువుకోవడానికి కొనుక్కోవలసిన పెన్ను, పెన్సిల్ లపై సైతం జీఎస్టీ వేయడం చాలా దుర్మార్గమని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్ర ప్రభుత్వం మరోసారి పునర్ సమీక్షించి విద్య రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్య రంగానికి కేటాయించిన బడ్జెట్ తెలంగాణ ఎంపీలు బడ్జెట్ పై విద్య రంగానికి 30 శాతం నిధులు కేటాయించేలా గొంతు విప్పాలని విజ్ఞప్తి చేశారు. లేనియెడల దేశ, రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు.

# కూకట్ పల్లిలో బిఆర్ఎస్‌కు షాక్..

బీజేపీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు సి.హెచ్ నర్సింగ్ రావు, శ్రీలత

పార్టీ లోకి ఆహ్వానించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు..



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

వికసిత్ భారత్ నిర్మాణంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు సి.హెచ్ నర్సింగ్ రావు, శ్రీలత ఇటీవల భారతీయ జనతా పార్టీలో చేరిన సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా వారి కార్యాలయంలో కలిశారు, ఈ సందర్భంగా రాజేశ్వరరావు వారిరువురిని సన్మానించి పార్టీలోకి ఆహ్వానిస్తూ అభినందించారు, పార్టీలో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం లభిస్తుందని పార్టీని మరింత పటిష్టం చేసి,అధికారంలోకి వచ్చే విధంగా అందరం సమిష్టిగా పనిచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు డాక్కయ్య,పిట్ల మనోహర్, రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు నాగరాజు, సుదర్శన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
02-02-2025


# స్వాతంత్య్రం నాటి నుంచి కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల పక్షం... బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



స్వాతంత్య్రం నాటి నుంచి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీల, పేద ప్రజల పక్షమేనని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఈనెల 7న నగరంలో జరగనున్న మండే మాదిగల గుండె చప్పుడు, లక్ష డప్పులు కోటి గొంతుకలు కార్యక్రమానికి సన్నాహక సమావేశం శనివారం మూసాపేట గూడ్స్ షెడ్ రోడ్ లో మాదిగ సోదరులు ఎస్సీ వర్గీకరణ అమలు కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై వారికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పటినుండో అనుకూలంగా ఉందని మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సైతం, ఈ వర్గీకరణ నిర్వహించేందుకు కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. వచ్చే శుక్రవారం జరిగే సమావేశాన్ని విజయవంతం చేయాల్సిందిగా కాంగ్రెస్ కార్యకర్తలకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి ,బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, రఘు, తూము సంతోష్ , చున్నుపాష, శివ చౌదరి, అశోక్ , నయీమ్, మోసిన్, సచిన్ ,బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల కోసం కొత్తగా స్వీకరిస్తున్న దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించిన వెంకటేష్ గౌడ్

### ఇది నిరంతరం జరిగే ప్రక్రియ ప్రజలు ఆందోళన చెందవద్దు.. వెంకటేష్ గౌడ్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగుడా వార్డ్ ఆఫీస్ లో ఇందిరమ్మ ఇండ్ల కోసం నూతనంగా స్వీకరిస్తున్న దరఖాస్తుల ప్రక్రియను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజాపాలన లో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు ఇంతకు ముందు దరఖాస్తు చేసుకుని ఆన్ లైన్ లో పేరు రానివారు శంషిగుడా వార్డ్ కార్యాలయం వద్దకు వెళ్లి ఇందిరమ్మ ఇండ్ల కోసం నమోదు చేసుకోవాలని తెలియచేసారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకుని, అధికారి మీ ఇంటి వద్దకు వచ్చి సర్వే చేసుకుని, ఫోటో తీసుకుంటే సర్వే ప్రక్రియ ముగిసినట్లే అని అట్టివారు మరల వార్డ్ ఆఫీస్ కు వెళ్లే అవసరం లేదని అన్నారు. ఇది నిరంతరం జరిగే ప్రక్రియ కాబట్టి ప్రజలందరూ సమన్వనం పాటించి అధికారులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వార్డ్ ఆఫీస్ అడ్మిన్ శ్రీనివాస్, సి.ఓ ముస్తఫా, ఆపరేటర్ ప్రభావతి, బిల్ కలెక్టర్ కుమార్, నాయకులు గుడ్ల శ్రీనివాస్, రాజుగౌడ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం..

- రాష్ట్రానికి మొండి చేయి
- మోడీ చేతుల్లో కీలు బొమ్మగా మారిన నిర్మలా సీతారామన్
- తెలంగాణ రాష్ట్రానికి కనీస స్థాయిలో కూడా నిధులు లేవు.
- తీవ్ర స్థాయి లో ధ్వజమెత్తిన ఇంచార్జి బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఎప్పటి మాదిరే తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం జరిగిందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ విమర్శించారు. మోడీ దేశానికి ప్రధానమంత్రి లా కాకుండా ఓ రాష్ట్రానికి ముఖ్యమంత్రి గానే భావిస్తున్నారని రమేష్ ధ్వజమెత్తారు ప్రత్యర్థి పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు ప్రతిసారి మొండి చేయి చూపటం మోడీకి అలవాటుగా మారిందన్నారు. మోడీ చేతుల్లో కీలు బొమ్మగా మారిన నిర్మలా సీతారామన్ తెలంగాణ రాష్ట్రానికి కనీస స్థాయిలో కూడా నిధులు విదల్చలేదని విమర్శించారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పుల పాలు చేసి పోయిందని అలాంటి పరిస్థితుల్లో మోడీ రాష్ట్రానికి పెద్దన్నలా ఉండి నిధులు కేటాయించి ఆదుకోవాల్సింది పోయి పెద్ద మొండి చేయి చూపించారని రమేష్ తీవ్రంగా విమర్శించారు. భవిష్యత్తులోనైనా మోడీ ఇలాంటి పక్షపాత ధోరణిని విడనాడాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రం ఈ బడ్జెట్ పై ఎన్నో ఆశలు పెట్టుకుందని ఆశలన్నీ అడియాసల య్యాయన్నారు. ఏ ఒక్క శాఖకు కనీస స్థాయిలో నిధులు కేటాయింపు జరగలేదని పేర్కొన్నారు..

## ఇది మోదీ 3.0 విజనరీ బడ్జెట్..

### బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్...



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

వికసిత్ భారత్ లక్ష్యంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో వరుసగా ఎనిమిదో సారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్‌కు భారతీయ జనతా పార్టీ బాలాజీ నగర్ 115వ డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలిపారు.రైతులు, పేదలు, ప్రజలు, మహిళలు, బాలల విద్య, న్యూట్రీషియన్ అండ్ హెల్త్ నుంచి స్టార్టప్, ఇన్నొవేషన్ వరకూ ప్రతి రంగంపైన బడ్జెట్‌లో దృష్టి సారించారు, 12 లక్షల ఆదాయం వరకూ జీరో టాక్స్ వల్ల మధ్యతరగతి వర్గం ఎప్పుడూ మోదీ హృదంయలో ఉంటారని.. కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితి రూ.5 లక్షలకు పెంచడం వల్ల రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు, మోదీ 3.0 విజనరీ బడ్జెట్ అని ఈ సందర్భంగా వినోద్ కుమార్ గౌడ్ ప్రశంసించారు.

## మంగళ్ పహాడ్‌లో బైక్ చోరి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం మంగళ్ పహాడ్ గ్రామంలో బైక్ చోరైన ఘటన శనివారం చోటు చేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నాగబోయి గంగారం శనివారం కుర్నాపల్లి శివారు ప్రాంతంలో గల తన పొలం పనుల నిమిత్తం బైకును రోడ్డు పక్కన ఆపి పొలం పనులు ముగించుకొని తిరిగి వచ్చేసరికి బైకు కనబడక చుట్టు పక్కల వెతికిన ఆచూకీ లభించక చోరీ జరిగినట్లు గుర్తించి బాధితుడు గంగారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## బోనకల్ మండలంలోని బీటీ రోడ్లకు మహర్దశ

### రూ.14.09 కోట్ల నిధులు విడుదల చేసిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

బోనకల్:మండలాల్లోని పలు గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణం కొరకు 14.09 కోట్ల రూపాయల నిధులు విడుదల చేసిన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

నిధులు విడుదల చేసిన బీటీ రోడ్ల వివరాలు:

1. రావినూతల నుంచి ఆళ్లపాడు బిటి రోడ్డు (6కిమీ )నిర్మాణం కొరకు 8 కోట్ల రూపాయల నిధుల మంజూరు..
2. బోనకల్ ఇందిరమ్మ డైరీ నుంచి రావినూతల వరకు బీటీ రోడ్ (2కిమీ )నిర్మాణం కొరకు 2 కోట్ల 75 లక్షలు నిధులు మంజూరు..
3. రావినూతల నుంచి చిన్నబీరవల్లి వరకు వయా నారాయణపురం బీటీ రోడ్ (2.70కిమీ )నిర్మాణం కొరకు 3కోట్ల రూపాయల 33 లక్షల నిధులు మంజూరు ...

బోనకల్ మండలంలోని పలు బీటీ రోడ్లకు భారీ ఎత్తున నిధులు విడుదల చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు ,మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి సభ్యులు మోదుగు సుధీర్ బాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు





# అల్లాపూర్ డివిజన్ పరిధిలో స్మశాన వాటికలను పరిశీలించిన ఎమ్మెల్యే కృష్ణా రావు

### కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్, అధికారులతో కూకట్ పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్ పరిధిలో స్మశాన వాటికలను పరిశీలించారు.. ముందుగా పర్వత్ నగర్ హిందూ స్మశాన వాటిక, ముస్లిం స్మశాన వాటిక, రామారావు నగర్ హిందూ స్మశాన వాటిక, ముస్లిమ్స్ స్మశాన వాటిక, పండిత్ నెహ్రూ నగర్ ముస్లిమ్స్ స్మశాన వాటిక, రాజీవ్ గాంధీ నగర్ ముస్లిం స్మశాన వాటిక, క్రిస్టియన్స్ స్మశాన వాటిక, హిందూ స్మశాన వాటిక, యూసుఫ్ నగర్ హిందూ స్మశాన వాటిక పరిశిలించి, యం.ఎల్.ఎ కృష్ణా రావు మాట్లాడుతూ అన్ని స్మశాన వాటికలలో ముఖ్యముగా నీటి సమస్య తీవ్రముగా ఉంది అలాగే స్మశాన వాటిక లలో విద్యుత్ దీపాలు, కాలనిలో మంచినీటి సరఫరా సక్రమంగా లేదని స్థానికుల ఫిర్యాదు మేరకు జలమండలి అధికారులపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్మశాన వాటికలలో నీటి సదుపాయం కొరకు బోర్ వెల్స్ వేయించి విద్యుత్ దీపాలు ఏర్పాటు అలాగే అధునాతన వసతులతో కూడుకున్నటువంటి అభివృద్ధి చేయాలనీ ఎమ్మెల్యే అధికారులకు తెలిపారు ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు, జలమండలి అధికారులు, శానిటేషన్ అధికారులు, డివిజన్ అధ్యక్షులు లింగాల ఐలయ్య, కోఆర్డినేటర్ వీరారెడ్డి, నాగుల సత్యం, జాహిద్ షరీఫ్ బాబా, జ్ఞానేశ్వర్, టిఆర్ఎస్ రాజు, బ్రహ్మ, సయ్యద్ రియాజ్, రాంబాబు, మల్లేష్, సయ్యద్ నజీర్, మోయిన్, అబ్దుల్ హమీద్, చాంద్ సాబ్, అస్లాం, సలావుద్దీన్, షేక్ సలావుద్దీన్, షేక్ ఇస్మాయిల్, బొల్లు శ్రీనివాసరావు, స్వామి పాస్టర్, రవీందర్ రెడ్డి, సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# లక్షల డప్పులు వెలగొంతుల మహాసభను విజయవంతం చేయాలి

### మాదిగ ఉద్యోగుల సంగం, ఏంఆర్పిఎస్ అనుబంధ సంఘాలు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిది ,(పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో లక్షల డప్పులు వెలగొంతుల మహాసభ హైదరాబాద్ కార్యక్రమం పీబ్రవరి 7 వ తారీకున జరిగే సభలో పాల్గొని విజయవంతం చేయాలని మాదిగ ఉద్యోగస్తుల అధ్వర్యంలో తుంగతుర్తి మండలకేంద్రం లో సాంస్కృతిక ర్యాలీ ని నిర్వహించారు. అలాగే పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగగారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సభాధ్యకులు ఏంఈఎఫ్ మండలాధ్యక్షులు అంబేద్కర్, రాష్ట్రకోశాధికారి జాన్ విల్సన్, డివిజన్ అధ్యక్షుడు వీరమల్లు సార్,జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులు మాదిగ, అధికార ప్రతినిధి రవీందర్,జిల్లా ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ అధ్యక్షులు ఉప్పలపల్లి మల్లేష్, సాయిబాబు, బి ఎన్ చింత కుంట్ల వెంకన్న మార్కెట్ కమిటీ ఛైర్మన్, నాగరాజు, జెలెందర్, కత్తుల నరేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నెల రోజుల్లో 130 మంది ప్రాణాలు కాపాడిన 108..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలో పిహెచ్సికి చెందిన 108 అంబులెన్సు సేవలు ప్రజలకు విజయవంతంగా అందుతున్నాయని 108 సిబ్బంది పేర్కొంటున్నారు . ముఖ్యంగా గర్భిణులకు పురిటి నొప్పులు వచ్చినప్పుడు నార్మల్ ప్రసవం చేస్తూ వారి మన్ననలు పొందుతున్నారు.రోడ్డు ప్రమాదాల్లో గాయాలైన వారిని కూడా సకాలంలో దవాఖానకు తరలిస్తూ వారి ప్రాణాలను కాపాడుతున్నారు. కాల్ చేసిన నిమిషాల వ్యవధిలోని ఘటనా స్థలానికి చేరుకొని బాధితులను రక్షిస్తున్నారు.108 సేవలు మండలంలో గత నెల నుంచి అందుబాటులోకి వచ్చాయి. ఇప్పటి వరకు 30 రోజుల్లో మొత్తం 130 మంది ప్రాణాలుకాపాడారు. 108 అంబులెన్స్‌కు కాల్ రాగానే క్షణాల్లో సంఘటనా స్థలానికి చేరుకొంటున్నట్లు తాము గర్భిణీ మహిళలకు, రోడ్డు ప్రమాదాలకు గురైన వారిని క్షణాల్లో దవాఖానలకు తరలించి ప్రాణాలను కాపాడుతు న్నామని 108సిబ్బంది, డ్రైవర్ లు గంగాధర్,నరేష్ లు తెలిపారు.

## క్షతగాత్రులను ప్రమర్శించిన తహసిల్దార్ అనిశెట్టి పొన్నం చందర్



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన ట్రాక్టర్ ప్రమాద ఘటనలో గాయపడ్డ క్షతగాత్రులను ఖమ్మంలో ప్రభుత్వ హాస్పటల్ తో పాటు, ప్రశాంతి హాస్పటల్ లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను, బోనకల్ మండల తహసిల్దార్ అన్ని శెట్టి పున్నం చందర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ గుగులోతు లక్ష్మణ్, పరామర్శించి వారికి జరుగుతున్న చికిత్స గురించి వైద్యులను వివరాలుఅడిగి తెలుసుకొని గాయపడ్డ క్షతగాత్రులకుమెరుగైన వైద్యం అందించాలని కోరారు ప్రస్తుతం వారి ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ టీవీ కెమెరామెన్ మృతి..




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

గుర్తు తెలియని వాహనం ఢీకొని నిజామాబాద్ లోని ఓ టీవీ ఛానల్ కు చెందిన కెమెరామెన్ తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్ గ్రామశివారులో శుక్రవారం రాత్రి చోటు చేసుకోంది. నిజామాబాదు జిల్లా ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్ గ్రామ శివారులో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఠాణాకలాన్ గ్రామానికి చెందిన ఓ లోకల్ చానెల్లో పనిచేసే కెమెరామెన్ మహిపాల్(35) అనే వ్యక్తి మృతి చెందాడు. మహిపాల్ గురువారం రాత్రి ఠాణాకలాన్ గ్రామం నుండి నిజామాబాద్ వెళుతుండగా అలీసాగర్ విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వాహనం మహిపాల్ ను ఢీకొట్టిందని మహిపాల్ సోదరుడు వెంకటేశ్ ఎడపల్లి పోలీసులకు పిర్యాదు చేశారు.రెండూ కాళ్లకు తీవ్ర గాయాలైన మహిపాల్ ను 108 ద్వారా ఆసుపత్రికి తరలించేందుకు 108 సిబ్బంది ప్రయత్నించగా అంబులెన్స్ లో వెల్లడానికి నిరాకరించడంతో అతని బందువులు ఆటోలో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుని సోదరుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు రూరల్ సీఐ విజయ్ బాబు తెలిపారు.మహిపాల్ మృతిపై స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మొండిచేయి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



కేంద్ర బడ్జెట్‌పై కాంగ్రెస్ బోనకల్ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇది కేంద్ర బడ్జెట్ లా లేదని, కేవలం ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు సంబంధించిన బడ్జెట్ లా ఉందని విమర్శించారు. తెలంగాణకు మళ్లీ గుండు సున్నానే కేంద్రం చూపిందన్నారు..

TIMES OF VARTHA (02-02-2025)MA_times of varha main (13-2).qxd 2/2/2025 6:01 AM Page 7



# వేతన జీవులకు ఊరట..

(మొదటి పేజీ తరువాయి)..



ప్రయాగ్‌రాజ్‌లోని కుంభమేళా తొక్కిసలాట, మృతుల ఘటనపై తొలుత చర్చించాలని నినాదాలు చేశారు. సభ్యుల ఆందోళన మధ్యనే మంత్రి బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించారు. తమ డిమాండ్‌ను అంగీకరించకపోవడంతో కాసేపటికే ప్రతిపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి. దాదాపు గంటంపావు పాటు చేసిన ప్రసంగంలో అత్యధిక సమయం పరిశ్రమలు, వాటికి ప్రోత్సాహాలపైనే మాట్లాడారు. సంస్కరణల పదాలను 30 సార్లు, పన్ను పదాన్ని 87 సార్లు, ఎంఎస్ఎంఇ పదాన్ని 15 సార్లు, ఎగుమతులు పదాన్ని 11 సార్లు వాడారు. సీతారామన్ తన 8వ బడ్జెట్ ప్రసంగంలో.. పేదలు, యువత, రైతులు, మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ప్రపంచంలోనే అత్యధిక వృద్ధి రేటు సాధిస్తున్న దేశాల్లో భారత్ ఒకటని అన్నారు. సున్నా శాతం పేదరికమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. వికసిత్ భారత్‌తో జీరో పేదరికం వైపు అడుగులు వేస్తున్నామన్నారు. ఎట్టకేలకు మధ్య తరగతి ప్రజలు, ఉద్యోగుల డిమాండ్‌ను మోడీ సర్కార్ పరిగణనలోకి తీసుకుంది. గత పదేండ్ల నుంచి ఆదాయపు పన్ను పరిమితులను పెంచాలనే డిమాండ్ ఉండగా.. తాజాగా రూ.12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపును ఇస్తున్నట్లు బడ్జెట్‌లో సీతారామన్ ప్రకటించారు. దీనికి సంబంధించి ఫిబ్రవరి రెండో వారంలో ఓ బిల్లును తీసుకురానున్నట్లు ప్రకటించారు. ప్రపంచ వ్యాప్తంగా వృద్ధి మందగించిన భారత్ మెరుగైన పనితీరు కనబర్చుతుందన్నారు. దేశంలో

### ఇదీ బడ్జెట్ సమగ్ర స్వరూపం

| అంశం | 2023-24 వాస్తవ గణాంకాలు | 2024-2025 బడ్జెట్ అంచనాలు |
|---|---|---|
| 1. రెవెన్యూ వసూళ్లు | 27,29,036 | 31,29,200 |
| • పన్ను ఆదాయం | 23,27,251 | 25,83,499 |
| • పన్నేతర ఆదాయం | 4,01,785 | 5,45,701 |
| 2. మూలధన వసూళ్లు | 17,14,411 | 16,91,312 |
| • రుణాల రికవరీ | 26,646 | 28,000 |
| • ఇతర వసూళ్లు | 33,122 | 50,000 |
| • రుణాలు | 16,54,643 | 16,13,312 |
| మొత్తం ఆదాయం (1+2) | 44,43,447 | 48,20,512 |

వెనుకబడిన జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహం ఇస్తామన్నారు. 1.7 కోట్ల గ్రామీణ రైతులకు లబ్ధి చేకూర్చుతామన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితిని రూ.3 లక్షల నుంచి 5 లక్షలకు పెంచుతామన్నారు. పత్తి ఉత్పాదకత పెంచేందుకు జాతీయ స్థాయిలో కమిషన్ ఏర్పాటు చేస్తామన్నారు. యూరియా ఉత్పత్తిని పెంచుకోవడానికి ఈశాన్య రాష్ట్రాల్లో కొత్త కర్మాగారాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 'ఎస్ఎంఇలకు ఇచ్చే రుణాలు రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లకు పెంచుతున్నాం. స్టార్టప్‌లకు రూ.10 కోట్ల నుంచి రూ.20 కోట్లకు పెంపు. బొమ్మల తయారీకి ప్రత్యేక పాలసీని రూపొందిస్తాం. ఎంఎస్ఎఇంలకు రూ.10వేల కోట్లతో ఫండ్ ఏర్పాటు. సూక్ష్మ, చిన్న సంస్థలకు తొలి ఏడాది రూ.10 లక్షల వరకు క్రెడిట్ కార్డులు జారీ చేస్తాం. వచ్చే ఐదేండ్లలో ఎంఎస్ఎంఇలకు రూ.1.5 లక్షల కోట్ల నిధులు కేటాయిస్తాం. ఎగుమతులు పెంచేలా ఎంఎస్ఎంఇ, వాణిజ్య శాఖల ద్వారా ప్రత్యేక ఏర్పాటు చేయనున్నాం. క్లీన్‌టెక్ మిషన్ కింద సోలార్, ఇవి, బ్యాటరీ పరిశ్రమలకు ప్రోత్సాహాన్ని కల్పిస్తాం. నేషనల్ మాన్యుఫాక్చరింగ్ మిషన్ కింద పరిశ్రమలకు మద్దతును అందిస్తాం. బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమితిని 74 శాతం నుంచి 100 శాతానికి పెంచాలని నిర్ణయించాం. చిన్న స్థాయి అణు రియాక్టర్ల కోసం జాతీయ అణుశక్తి మిషన్ ద్వారా 2030 నాటికి నాలుగు చిన్న, మధ్యస్థాయి రియాక్టర్లను ఏర్పాటు చేయనున్నాం. రూ.20వేల కోట్లతో నేషనల్ న్యూక్లియర్ ఎనర్జీ మిషన్‌ను ఏర్పాటు చేయడం ద్వారా 2047 నాటికి 100 గిగావాట్ల అణువిద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రయివేటు భాగస్వామ్యంతో మెడికల్ టూరిజంను ప్రోత్సహిస్తాం. రూ.120 మార్గాల్లో ఉడాన్ పథకం అమలు చేయనున్నాం" అని సీతారామన్ తన బడ్జెట్‌లో పేర్కొన్నారు. "ఐఐటి పాట్నాను విస్తరిస్తాం. అన్ని స్కూళ్లకు బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందించనున్నాం. పదేళ్లలో ఐఐటిల్లో విద్యార్థుల సంఖ్య రెట్టింపు. విద్యా రంగంలో ఏఐ వినియోగం. కోటి మంది గిగ్ వర్కర్లకు పీఎం జన్ ఆరోగ్య యోజన కింద ఆరోగ్య బీమా పథకం కల్పించనున్నాము. జ్ఞాన భారత మిషన్‌లో భాగంగా ఐఐటి, ఐఐఎస్ విద్యార్థులకు రూ.10వేల కోట్ల స్కాలర్‌షిప్‌లు అందిస్తాం. రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి 22 పర్యాటక ప్రాంతాల అభివద్ధి చేస్తాం. బీహార్‌లో మఖనా రైతుల కోసం ప్రత్యేక బోర్డు చేస్తాము. అంగన్‌వాడీ సెంటర్లకు కొత్త రూపురేఖలు రానున్నాయి." అని సీతారామన్ తెలిపారు.

## భువనగిరి మున్సిపల్ కమిషనర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన జి రామలింగం

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



జి రామలింగం భువనగిరి మున్సిపల్ కమిషనర్‌గా శనివారం ఉదయం పదవి బాధ్యతలు చేపట్టారు. గత పది నెలలుగా భువనగిరి మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన రామానుజన్ రెడ్డి ని ఆకస్మికంగా బదిలీ తరపున జారీ చేసింది, హైదరాబాదులోని జిహెచ్ఎంసి లో రిపోర్ట్ చేయాల్సిందిగా ఆ దేశంలో జారీ చేయడం. అతని స్థానంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కమిషనర్‌గా పనిచేస్తున్న జి.రామలింగంను ప్రభుత్వం భువనగిరి కమిషనర్ గా బదిలీచేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయన చార్జి తీసుకోవడంతో భువనగిరి మున్సిపాలిటీ సిబ్బంది కమిషనర్ కు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావును మర్యాదపూర్వకంగా కలిశారు. అదేవిధంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ శాఖ) స్థానిక సంస్థల అజ్ఞాత కలెక్టర్ ను కలిశారు.

## ఇది140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చే బడ్జెట్

(మొదటి పేజీ తరువాయి)..



చేపట్టడానికి వీలుగా తగిన మౌలిక సదుపాయాలు కల్పించడం ఆత్మనిర్భర్ భారత్ లక్షానికి దోహదం చేస్తుందని పేర్కొన్నారు. వికాస్‌భీ, విరాసత్‌భీ అనే మంత్రంతో దేశం పురోగతి చెందుతోందన్నారు. వ్యవసాయ రంగంలో విపలవాత్మకమైన మార్పులు తీసుకురాడానికి వీలుగా వంద జిల్లాల్లో పిఎం ధన్‌ధాన్యకృషి యోజన పథకం కింద నీటిపారుదల, మౌలిక సౌకర్యాలు అభివృద్ధి చేయనున్నట్టు వివరించారు.

## బీసీ రాజకీయ యుద్ధబేరికి ముదిరాజ్ లారా కదలిరండి



- హలో ముదిరాజ్-చలో వరంగల్
- ముదిరాజ్ లు బీసీ సదస్సును విజయవంతం చేయండి
- జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు చొప్పరీ సోమయ్య

వర్ధన్నపేట,ఫిబ్రవరి01,టైమ్స్ ఆఫ్ వార్త:

ముదిరాజ్ లు హక్కుల సాధనకై భారీగా తరలి బీసీ యుద్ధబేరి సభను విజయవంతం చేయాలని వరంగల్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు చొప్పరి సోమయ్య పిలుపునిచ్చారు. శనివారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని ముదిరాజ్ కమ్యూనిటీ హాలు లో ముదిరాజ్ కుల బంధువుల సమక్షంలో బీసీ యుద్ధబేరి సభ గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 2 తేదీన హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ లో జరిగే బిసి యుద్ధబేరి సదస్సుకు హలో ముదిరాజ్... ఛలో వరంగల్... అంటూ ముదిరాజ్ లు, బీసీ కులాలు భారీ సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీసీల జనాభా ప్రకారం మాకు రావలసిన 55 శాతం వాటాను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సంగినేని భీమరాజ్, ఉప్పరపల్లి సొసైటీ అధ్యక్షులు చిలకలపల్లి అనిల్, చెన్నారం సొసైటీ అధ్యక్షుడు గొర్రె భాస్కర్, ఇల్లంద సొసైటీ అధ్యక్షులు సుంకరి స్వామి, ఉపాధ్యక్షులు సుభాష్, డైరెక్టర్లు పిట్టల ప్రభాకర్, బొల్ల సదానందం, మాజీ ఎంపీటీసీ సోడెం నాగయ్య, పరపతి సంఘం అధ్యక్షుడు పండుగ బాబు, మాజీ అధ్యక్షులు సుంకరి భిక్షపతి, బాబు, అంబటి ఎల్లస్వామి, ఉప్పలయ్య, రాజు ముదిరాజు సభ్యులు పాల్గొన్నారు.

## చిల్లిగవ్వ తేలేకపోయారు

(మొదటి పేజీ తరువాయి)..



పార్లమెంట్‌లో ప్రాంతీయ పార్టీలకు బలమున్న బీహార్, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు దక్కిన ప్రాధాన్యం చూసి నేర్చుకోవాలని హితవు పలికారు. ఐఐటీ, ఐఐఎం, ఐసర్, ఎన్ఐడీ, ట్రిపుల్ ఐటీ వంటి ఉన్నత విద్యాసంస్థల్లో ఏదీ ఇవ్వకపోవడం ఇక్కడి విద్యార్థులకు, యువతకు, తీవ్ర అన్యాయం చేయడమేనని అన్నారు. దేశ అత్యున్నత చట్టసభలో హామీ ఇచ్చిన విభజన హక్కులను కూడా కేంద్ర ప్రభుత్వం నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఐటీఐఆర్ పునరుద్ధరణ, సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హౌదా వంటి హామీల అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రాధాన్యతలు, కేటాయింపులు చూస్తే, కేవలం బీజేపీ పాలిత రాష్ట్రాలకు పెద్దపీట వేసి, ఇతర రాష్ట్రాలకు అన్యాయం చేశారని విమర్శించారు. దేశ ఖజానా నింపే దక్షిణాది రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సమాఖ్య స్పూర్తికి విరుద్ధమని వ్యాఖ్యానించారు.

## తెలంగాణకు గాడిద గుడ్డే

**బీహార్ ఎన్నికల కోసమే కేంద్ర బడ్జెట్ : టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్**

హైదరాబాద్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.50.65 లక్షల కోట్ల బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చింది గాడిద గుడ్డే అని టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. రాష్ట్రానికి ఒక్క పైసా కూడా ప్రత్యేకంగా కేటాయించలేదని తెలిపారు. రానున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ఉండడంతో అక్కడ రాజకీయ లబ్ధి కోసమే బీజేపీ కేంద్ర బడ్జెట్‌ను ఉపయోగించుకుంటుందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశ ప్రజల నుంచి పన్నుల రూపంలో వసూలు చేసే బడ్జెట్‌లో అందరికీ సమానంగా ఇవ్వాలని సూచించారు. నిర్మలమ్మ తన బడ్జెట్ ప్రసంగంలో గురజాడ అప్పారావు 'దేశమంటే మట్టి కాదోరు, దేశమంటే మనుషులోరు' అన్న పదాలను వాడారని, మరి తెలంగాణ ప్రజలు మనుషులు కారా? అని ప్రశ్నించారు. తెలుగు మహిళ అయిన నిర్మలా సీతారామన్ కేంద్రంలో వరసగా ఎనిమిదో సారి బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు కోడలు అయి ఉండి కూడా తెలంగాణపై ప్రేమ చూపలేదని విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంపై బీజేపీ సర్కారు వివక్ష చూపిస్తుందని తెలిపారు. రాజకీయంగా తెలంగాణను దెబ్బతీయాలని చూస్తున్నదని పేర్కొన్నారు. తెలంగాణకు ఎన్నికల సమయంలో ప్రధాని, బీజేపీ నాయకులు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీలు, కేంద్ర మంత్రులను, ప్రధాన మంత్రిని కలిసి తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన అనేక అంశాలపై విజ్ఞప్తి చేశారని గుర్తు చేశారు. రైల్వే ప్రాజెక్టులు, విభజన హామీలు, పాలమూరు రంగారెడ్డి నీటి పారుదల ప్రాజెక్టుకు జాతీయ హోదా, ఐటీఐఆర్, బయ్యారం కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం లాంటి అనేక ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. రాష్ట్రం నుంచి రూ. 40 వేల కోట్ల జీఎస్టీ కేంద్రానికి వెళ్తోందని గుర్తు చేశారు. ఆ మేరకు అయిన తెలంగాణకు కేంద్రం నుంచి నిధులు రావాల్సి ఉందని తెలిపారు.

### తెలుగు రాష్ట్రాల ఆడబిడ్డ

## తెలంగాణకు తీరని అన్యాయం చేశారు : జగ్గారెడ్డి

హైదరాబాద్ : రూ.50 లక్షల కోట్లతో నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టినా.. తెలంగాణకు మాత్రం ఎలాంటి కేటాయింపులు లేవని తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి విమర్శలు చేశారు. శనివారం జగ్గారెడ్డి మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు కోరుకున్నట్టు బడ్జెట్‌లో కేటాయింపులు లేకపోవడం నిరాశకు గురిచేసిందని అన్నారు. తెలంగాణ ప్రజలు ఏడాదికి లక్ష కోట్ల పన్నులు కడుతున్నారని తెలిపారు. తెలుగు రాష్ట్రాల ఆడబిడ్డ అయిన నిర్మలా సీతారామన్.. తెలంగాణకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. తెలంగాణ ప్రజలు 8 మంది బీజేపీ ఎంపీలను గెలిపించారు. అందులో ఇద్దరికి కేంద్రమంత్రి పదవులు వచ్చాయి. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు చేయడానికి తప్ప.. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌తో రాష్ట్రానికి ఏం ఉపయోగం లేదని మండిపడ్డారు. బడ్జెట్‌పై తెలంగాణ ప్రజలకు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ప్రధాని మోడీ, ఆర్థిక మంత్రి నిర్మలమ్మతో మాట్లాడి నిధులు తీసుకురావాలని హితవు పలికారు. తెలంగాణ ప్రజల దృష్టిలో కిషన్ రెడ్డి, బండి సంజయ్ బలహీనులుగా మిగిలిపోవడం ఖాయమని అన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## విద్యా శాఖకు రూ. 1.28 లక్షల కోట్లకు పైగా కేటాయింపు

న్యూఢిల్లీ : అదనంగా 6500 మంది విద్యార్థులను చేర్చుకోవడానికి ఐదు కొత్త ఐఐటిలో మౌలిక వసతుల విస్తరణ, పది వేల కొత్త వైద్య సీట్లు, కృత్రిమ మేధ (ఎఐ)కి ఇతోధిక ప్రోత్సాహం. 202526 బడ్జెట్‌లో విద్యా రంగం కోసం ప్రభుత్వం చేసిన భారీ ప్రకటనల్లో అవి కూడా ఉన్నాయి. కేంద్ర బడ్జెట్ 202526లో విద్యా మంత్రిత్వశాఖకు రూ. 1.28 లక్షల కోట్లకు పైగా కేటాయించడమైంది. 202425లో సవరించిన అంచనా రూ. 1.14 లక్షల కోట్ల కన్నా ఇది బాగా అధికం. ఉన్నత విద్య విభాగానికి రూ. 50067 కోట్లు మొత్తం కేటాయించగా పాఠశాల విద్య విభాగం రూ. 78572 కోట్లు అందుకున్నది. వరుసగా ఎనిమిదవ కేంద్ర బడ్జెట్‌ను సమర్పించిన ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పాఠశాలలు, ఉన్నత విద్య కోసం భారతీయ భాష పుస్తకాలను డిజిటల్ రూపంలో సమకూర్చేందుకు ప్రభుత్వం 'భారతీయ భాషా పుస్తక్' పథకాన్ని ప్రారంభించగలదని కూడా తెలియజేశారు. ప్రభుత్వం ఐదు ఐఐటిలలో అదనంగా మౌలిక వసతులను సృష్టిస్తుందని, పాట్నా ఐఐటిని విస్తరిస్తుందని ఆమె ప్రకటించారు. ఈ ఏడాది ద్వితీయార్ధంలో జరగనున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు పాట్నా ఐఐటి విస్తరణ ప్రకటన వచ్చింది. '23 ఐఐటిల్లో మొత్తం విద్యార్థుల సంఖ్యను గడచిన పది సంవత్సరాల్లో 65 వేల నుంచి నూరు శాతం మేర అంటే 1.35 లక్షలకు పెంచడమైంది. 2014 తరువాత మొదలైన ఐదు ఐఐటిల్లో అదనంగా 6500 మంది విద్యార్థులకు విద్య నిమిత్తం అదనపు మౌలిక వసతులు సృష్టించనున్నాం. ఐఐటి పాట్నాలో హాస్టల్, ఇతర మౌలిక వసతుల సామర్థ్యాన్ని కూడా విస్తరించనున్నాం' అని ఆమె తెలియజేశారు. ఐఐటిలకు కేంద్ర బడ్జెట్‌లో రూ. 11349 కోట్లు కేటాయించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సవరించిన అంచనా రూ. 10467 కోట్లు కన్నా ఇది అధికం. వచ్చే ఐదు సంవత్సరాల్లో 75 వేల సీట్లను చేర్చాలన్న లక్ష్యం దిశగా వచ్చే సంవత్సరం నుంచి వైద్య కళాశాలలు, ఆసుపత్రుల్లో పది వేల అదనపు సీట్లు కలపనున్నట్లు సీతారామన్ ప్రకటించారు. 'మా ప్రభుత్వం 130 శాతం పెంపుతో పది సంవత్సరాల్లో దాదాపు 1.1 లక్షల యుజి, పిజి విద్య సీట్లను చేర్చింది. వచ్చే ఐదు సంవత్సరాల్లో 75 వేల సీట్లు చేర్చే లక్ష్యం దిశగా వైద్య కళాశాలలు, ఆసుపత్రుల్లో పది వేల అదనపు సీట్లు కలపనున్నాం' అని ఆమె తెలిపారు.

# 5న కేబినెట్, అసెంబ్లీ..

**హైదరాబాద్ :** కులగణన పైసబ్ కమిటీ ఇచ్చే నివేదికను కేబినెట్ ముం దు పెడతామని, ఈనెల 5వ తేదీన ఉదయం కేబినెట్ సమావేశం ఉంటుందని, అదే రోజు న మధ్యాహ్నం అసెంబ్లీ సమావేశం నిర్వహిస్తామని బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ సమావేశాల్లోనే బిసి రిజర్వేషన్లు, కులగణనపై సుదీర్ఘ చర్చ జరుపబోతున్నట్లు ఆయన తెలిపారు. ఈ నేప థ్యంలో నేడు (ఆదివారం), రేపు (సోమవారం) కులగణన సర్వేపై కేబినెట్ సబ్ కమి టీ సమావేశం కానుందని ఆయన పేర్కొన్నా రు. 5వ తేదీన కులగణనపై కేబినెట్‌లో ప్రభు త్వం నిర్ణయం ప్రకటిస్తుందని మంత్రి పొ న్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సిఎం రేవంత్ రెడ్డితో సమావేశం అనంతరం, కమాండ్ కం ట్రోల్ సెంటర్ వద్ద శనివారం రాత్రి మంత్రు లు దామోదర రాజనర్సింహ, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావులు మీ డియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సమగ్ర ఇం టింటి కుటుంబ సర్వే, కులసర్వేకు సంబంధించి శాసనసభలో తీర్మానం చేసుకొని ప్ర త్యేక కమిషన్ వేసుకున్నామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రులు తీసుకున్న నిర్ణయం ప్రకారం ఈ ప్రక్రియ పూర్తి అ య్యిందన్నారు. అది కార్యరూపం దాల్చడానికి ఈ సమావేశం నిర్వహించామని మంత్రి తెలిపారు. వర్గీకరణపై సబ్ కమిటీ తీసుకున్న ప్రిగేసివ్ యాక్టివిటీస్‌పై చర్చించామని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 05వ తేదీన మధ్యాహ్నం జరిగే అసెంబ్లీ ప్రత్యేక సమావేశాల్లో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లు, కులగణన నివేదికపై చర్చకు పెట్టి ప్రజాస్వామిక విధానం ద్వారా వాటిని ముందుకు తీసుకుపోవాలన్నదే తమ నాయకుడి ఉద్దేశ్యమని మంత్రి పొన్నం తెలిపారు. తమ పార్టీ లక్ష్యం దేశంలోనే ఒక చారిత్రాత్మక మార్పు తీసుకురావడమేనని ఆయన పేర్కొన్నారు. దేశం మొత్తానికి రోల్ మోడల్ కావాలన్న ఉద్ధేశ్యంతో అన్నిరకాల అంశాలను చర్చించడం జరిగిందన్నారు.



### ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ప్రకటన చేశాం: మంత్రి దామోదర

'సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన రెండు గంటల్లోనే ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ప్రకటన చేశామని, వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సిఎం రేవంత్ కేబినెట్ సబ్ కమిటీ వేశారని, సబ్ కమిటీ సూచన మేరకు వన్ మ్యాన్ కమిషన్‌ను నియమించారని ఆయన తెలిపారు. ఈ కమిషన్ త్వరలో రిపోర్ట్ ఇవ్వబోతుందన్నారు. ఆ రిపోర్టుపై కేబినెట్లో చర్చించి, అసెంబ్లీలో ప్రవేశపెడుతామని ఆయన తెలిపారు.

### తెలంగాణ ప్రజలకు మోడీ ప్రభుత్వం ద్రోహం చేసింది: మంత్రి శ్రీధర్‌బాబు

మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణాకు అన్యాయం జరిగిందని, కేటాయింపులన్నీ ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలకే కేటాయించారని ఆయన ఆరోపించారు. ఎన్‌డిఏ భాగస్వామ్య రాష్ట్రాలకే నిధులు అధికంగా దక్కాయని ఆయన అన్నారు. కేంద్ర జిడిపిలో రాష్ట్రం వాటా 5 శాతంగా ఉన్నా ఆ మేరకు నిధులు విదల్చలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం నుంచి పన్నులు రూపంలో రూ.26 వేల కోట్లు కేంద్రానికి వెళ్లాయని, గతంలో కంటే 12 శాతం నిధులు పెరిగినా రాష్ట్రంపై చిన్నచూపు చూడటానికి రాజకీయ కారణాలే కారణమని ఆయన ఆరోపించారు. బిజెపికి 8 మంది ఎంపిలను ఇచ్చినా తెలంగాణ ప్రజలకు మోడీ ప్రభుత్వం ద్రోహం చేసిందని ఆయన ఆరోపించారు. బీహార్, ఢిల్లీ, ఎపి, గుజరాత్‌లకు మాత్రమే ప్రాధాన్యతనివ్వడం కక్ష సాధింపు కాదా అని ఆయన ప్రశ్నించారు. సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కలు పలుసార్లు ప్రధానితో సహా కేంద్ర మంత్రులను కలిసి రూ.1.63 వేల కోట్ల సాయం అభ్యర్థించారని అయినా కేంద్రం పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన విమర్శించారు. మెట్రో-2 ప్రాజెక్టు 76.4 కిలోమీటర్ల విస్తరణకు కేంద్రం వాటాగా రూ.17.212 కోట్లు కేటాయించాలని కోరగా రూపాయి కూడా ఇవ్వలేదని ఆయన తెలిపారు. ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్, శివారు మున్సిపాలిటీలకు సిఎస్ఎంపి కింద భూగర్భ డ్రైనేజీకి నిధులు కేటాయించాలని విన్నవించుకున్నా అన్యాయం చేశారన్నారు. మూసీనది హైదరాబాద్ పరిధిలో 55కిమీలు ప్రవహిస్తోందని, మురుగు కూపంగా మారిన ఈ నది పునరుజ్జీవం కోసం రూ.4 వేల కోట్లు అడిగితే కేంద్రం నిరాశ పరిచిందని ఆయన అన్నారు. రాష్ట్రానికి ఐఐటీ, ఐఐఎం, ఐఐఐటీ, నవోదయ, సైనిక్ స్కూల్స్‌ను కేటాయించాలని కోరినా పట్టించుకోలేదన్నారు. కొత్త విమానాశ్రయాల ఏర్పాటుకు నిధులు కేటాయించాలని కోరినా రూపాయి ఇవ్వలేదని, గోదావరి, -మూసీ అనుసంధానం ప్రస్తావనే లేదన్నారు. ఎంజిఎన్‌ఆర్‌ఈజిఏ పథకం అమల్లో వెసులుబాటు ఇవ్వాలని కోరినా పట్టించుకోలేదని మంత్రి శ్రీధర్‌బాబు ఆరోపించారు.

### నేడు మధ్యాహ్నం కులగణన నివేదిక అందజేత

నేడు (ఆదివారం) మధ్యాహ్నం రెండు గంటలకు కులగణన నివేదికను రాష్ట్ర కేబినెట్ సబ్ కమిటీకి రాష్ట్ర ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, అధికారులు అందచేయనున్నారు. సచివాలయంలోని కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి చాంబర్‌లో ఈ సమావేశం జరుగనుంది. ఈ సమావేశంలో కో చైర్మన్ దామోదర రాజనర్సింహా, సభ్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, మల్లురవిలు పాల్గొననున్నారు.

## ఆదాయపన్ను శ్లాబులు ఇవే




న్యూఢిల్లీ: సంవత్సరానికి పన్నెండు లక్షల రూపాయల వరకూ ఆదాయం పొందే వారు ఆదాయపన్ను చెల్లించాల్సిన అవసరం లేదని పార్లమెంటుకు సమర్పించి న బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి ప్రకటించారు. 'రూ.0-4 లక్షల ఆదాయం వరకూ పన్ను ఉండదు. రూ.4-8 లక్షల ఆదాయం పొందే వారు 5 శాతం, రూ.8-12 లక్షల ఆదాయం పొందే వారు 10 శాతం, రూ.12-16 లక్షల ఆదాయం పొందే వారు 15 శాతం, 16-20 లక్షల ఆదాయం పొందే వారు 20 శాతం, రూ.20-24 లక్షల ఆదాయం పొందే వారు 25 శాతం, రూ.24 లక్షలకు పైబడి ఆదాయం పొందే వారు 30 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. క్యాపిటల్ గెయిన్స్ వంటి ప్రత్యేక రేటు ఆదాయం కాకుండా రూ.12 లక్షల వరకూ సాధారణ ఆదాయం పొందే పన్ను చెల్లింపుదారులకు రిబేటు వర్తిస్తుంది. శ్లాబ్ రేటు తగ్గింపు కారణంగా పొందే ప్రయోజనానికి ఇది అదనం' అని ఆర్థిక మంత్రి వివరించారు. కాగా అధిక ఆదాయ పొందే వారు నూతన పన్ను విధానం కింద రేటు హేతుబద్ధీకరణ కారణంగా రూ.1.1 లక్షల వరకూ పొదుపు చేసుకో వచ్చు. రూ.12 లక్షల వరకూ ఆదాయం ఉన్న వారి కోసం పన్ను శ్లాబులు ఉన్నప్పటికీ వారు వ్యక్తిగత ఆదాయపన్ను చెల్లించాల్సిన అవసరం లేదని నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ప్రస్తుతం రూ.12 లక్షల వార్షిక ఆదాయం ఉన్న వారు రూ.80 వేల ఆదాయపన్ను చెల్లించా ల్సి వస్తోంది. ఆదాయపన్ను రిబేటు పరిమితిని ఆర్థిక మంత్రి రూ.7 లక్షల నుండి రూ.12 లక్షలకు పెంచిన నేపథ్యం లో రూ.12 లక్షల వరకూ ఆదాయం పొందుతున్న వారు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. రూ.12 లక్షల వరకూ ఆదాయం ఉన్న వారికి మాత్రమే ఈ రిబేటు వర్తిస్తుంది. రూ.12.1 లక్షల ఆదాయం ఉన్నప్పటికీ నూతన విధానం ప్రకారం పన్ను చెల్లించా ల్సిందే. అంటే రూ.12.1 లక్షల ఆదాయం వచ్చే వారు శ్లాబులను బట్టి రూ.61,500 పన్ను చెల్లించాలి. అదే విధంగా రూ.15 లక్షల ఆదాయం పొందే వారు రూ.1,05, 000 పన్ను చెల్లించాలి. పన్ను చెల్లింపు దారులు పాత లేదా కొత్త విధానాన్ని ఎంచుకోవచ్చు. పాత విధానంలో ఇంటి అద్దె, బీమా, ఇతర దీర్ఘకాలిక పెట్టుబడి పథకాలపై మినహాయింపులు ఉంటాయి. 2020లో ప్రవేశపెట్టిన కొత్త విధానంలో పన్ను రేట్లు తక్కువగా ఉన్నప్పటికీ మినహాయింపులు ఉండవు.

## క్రీడలకు రూ.3,794 కోట్లు



కేంద్ర ప్రభుత్వం శనివారం లోక్‌సభలో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో క్రీడలకు అధిక ప్రాధాన్యత లభించింది. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ క్రీడలపై కరుణించారు. కిందటి ఏడాదితో పోల్చితే ఈసారి అదనంగా రూ.351.98 కోట్లను అదనంగా కేటాయించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను క్రీడలకు రూ.3,794 కోట్లను ఖరారు చేశారు. కిందటి కేంద్ర బడ్జెట్‌లో రూ.3,442 కోట్లను మంజూరు చేశారు. ఈసారి క్రీడల బడ్జెట్‌ను భారీగా పెంచారు. స్పోర్ట్ కేటాయించిన బడ్జెట్‌లో ఖేలో ఇండియాకు ఎక్కువ నిధులను ఇచ్చారు. ఈ ఏడాది అదనంగా రూ.200 కోట్లను కేటాయించారు. దీంతో ఖేలో ఇండియాకు ఇచ్చిన నిధులు రూ.1000 కోట్లకు చేరాయి. క్షేత్ర స్థాయిలో ఉండే యువ క్రీడాకారులను ప్రోత్సాహించాలనే ఉద్దేశంతో ఈ పథకానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. మరోవైపు జాతీయ క్రీడల సమాఖ్యకు ఇచ్చే నిధులను కూడా కేంద్రం పెంచింది. ఈసారి సమాఖ్యకు అదనంగా రూ. 60 కోట్లను మంజూరు చేసింది. దీంతో క్రీడల సమాఖ్య బడ్జెట్ రూ.400 కోట్లకు చేరింది. ఇక యువతను సామాజిక కార్యక్రమాలు, ప్రజా సేవలో భాగం చేసుందుకు అమలు చేస్తున్న నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్‌ఎస్‌ఎస్)కు కేటాయించే బడ్జెట్‌ను ఏకంగా రూ.200 కోట్లను పెంచింది. దీంతో ఎన్‌ఎస్‌ఎస్ స్కీమ్ బడ్జెట్ రూ.450 కోట్లకు చేరింది. కాగా, రానున్న రోజుల్లో భారత్‌లో విశ్వ క్రీడలు ఒలింపిక్స్ నిర్వహించాలని భావిస్తున్న కేంద్ర ప్రభుత్వం ఈసారి బడ్జెట్‌లో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇచ్చింది.

## ఇది రాష్ట్ర బడ్జెట్ కాదు..కేంద్ర బడ్జెట్ మంత్రి కిషన్ రెడ్డి




**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
'ఇది రాష్ట్ర బడ్జెట్ కాదు, కేంద్ర బడ్జెట్ ' అని ప్రతిపక్ష పార్టీలకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చురకలు వేశారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్‌లో అన్యాయం జరిగిందంటూ వస్తున్న విమర్శలపై ఆయన స్పందిస్తూ కేంద్రం అన్ని రాష్ట్రాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని బడ్జెట్‌ను రూపొందిస్తుందని, ఏదో ఒక రాష్ట్రం కోసం బడ్జెట్ ప్రవేశపెట్టదని గుర్తించాలని హితవు పలికారు. 2025-.26 కేంద్ర బడ్జెట్‌పై కిషన్‌రెడ్డి శనివారం ఢిల్లీలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకునేలా రూపొందించిన బడ్జెట్ అని అన్నారు. మధ్యతరగతి ప్రజలకు ఈ బడ్జెట్ అంకితమని ప్రకటించారు. వ్యక్తిగత ఆదాయ పరిమితి పరిధిని రూ.12 లక్షలకు పెంచడం చాలా పెద్ద నిర్ణయమని పేర్కొన్నారు. ఇతర అతిపెద్ద ఆర్థికవ్యవస్థలన్నిటితో పోలిస్తే భారత ఆర్థికవ్యవస్థ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని కొనియాడారు. గత 10 సంవత్సరాల కాలంలో రికార్డు స్థాయిలో జరిగిన మన అభివృద్ధి, నిర్మాణాత్మక సంస్కరణలు ప్రపంచం దృష్టిని ఆకర్షించాయని తెలిపారు. పేదలు, మధ్యతరగతి ప్రజలు, రైతుల సంక్షేమానికి బాటలు వేస్తూనే అన్ని వర్గాలకు సమన్యాయం చేసే 'డ్రీమ్ బడ్జెట్' కిషన్‌రెడ్డి అభివర్ణించారు. ఇంత గొప్ప బడ్జెట్‌ను అందించిన ప్రధానమంత్రి మోడీకి, ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

### ఈ బడ్జెట్ చిన్న పరిశ్రమలకు ఆపన్నహస్తం

ఎంఎస్ఎంఈలు, చిన్న పరిశ్రమలకు ఆపన్నహస్తాన్ని అందించే బడ్జెట్ అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రాల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ సహకార సమాఖ్య స్ఫూర్తిని గౌరవించిన బడ్జెట్ అని పేర్కొన్నారు. అన్ని సంక్షేమ పథకాలకు నిధులను పెంచడం అభినందనీయమని కొనియాడారు. కేంద్రం ఏ సంస్కరణ తీసుకువచ్చినా తెలంగాణకు భాగస్వామ్యం ఉంటుందని అన్నారు. తెలంగాణలో పది లక్షలకుపైగా ఎంఎస్ఎంఈలు ఉన్నాయని, స్టార్టప్ కంపెనీలకు కూడా లబ్ధి జరుగుతుందని చెప్పారు. ఐదేళ్లలో తెలంగాణ ఎంఎస్ఎంఈలకు రూ.1.50 లక్షల కోట్లు రాబోతున్నాయని కేంద్ర మంత్రి వెల్లడించారు. అర్బన్ ప్రాంతాలకు రూ.10 వేల కోట్లు రాబోతున్నాయని తెలిపారు. తెలంగాణలో అమృత్ పథకం ద్వారా 125 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు లబ్ధి చేకూరుతుందని వివరించారు.

## ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్.. 8 మంది మావోల మృతి



ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మరో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. బీజాపూర్ జిల్లా, గంగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని మావోయిస్టులు, భద్రత బలగాల మధ్య శనివారం ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. గంగలూరు అడవుల్లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు ఉన్నారని నిఘా వర్గాల పక్కా సమాచారంతో బీజాపూర్ నుంచి డిఆర్‌జి, ఎస్‌టిఎఫ్, కోబ్రా 252, సిఆర్‌పిఎఫ్ బెటాలియన్ సిబ్బందితో కూడిన బృందం ఇక్కడ అడవుల్లో ఆపరేషన్‌కు బయలుదేరి వెళ్ళాయి. ఈ సమయంలో భద్రత బలగాలపై మావోయిస్టులు కాల్పులు ప్రారంభించడంతో ఇరువర్గాల మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఘటనలో ఎనిమిది మంది మావోయిస్టులు మృతి చెందారు. సంఘటన ప్రాంతం నుంచి ఇన్సాస్ రైఫిల్, బిజిఎల్‌తో సహా పెద్దఎత్తున ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని బస్తర్ ఐజి సుందర్ రాజ్ ధ్రువీకరించారు. పది రోజుల క్రితం గరియాబంద్ జిల్లాలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో కేంద్ర కమిటీ సభ్యుడు చలపతి తో పాటు 16 మంది మావోయిస్టులు హతమైన విషయం తెలిసిందే. ఈ భారీ ఎన్‌కౌంటర్ జరిగిన రోజుల వ్యవధిలోనే తాజాగా మరో ఎనిమిది మంది

## కుంభమేళాకు హాజరైన 77 దేశాల దౌత్యవేత్తలు

ప్రయాగ్‌రాజ్ : ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభమేళాకు 77 దేశాల దౌత్యవేత్తలు హాజరై త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. రష్యా, ఉక్రెయిన్, అమెరికా, జపాన్, జర్మనీ, నెదర్లాండ్ , కామెరూన్, కెనడా, స్విట్జర్లాండ్, స్వీడన్, పోలాండ్, బొలీవీయా, తదితర 77 దేశాల దౌత్యవేత్తలు తొలిసారి ఇక్కడికి వచ్చారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ కుంభమేళాను సందర్శించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ ఆయనకు స్వాగతం పలికారు. లిధువేనియా రాయబారి డయానా మికెవిసీన్ మాట్లాడుతూ తనకు భారత్‌తో ఎన్నో ఏళ్లుగా అనుబంధం ఉందని అన్నారు. అయితే కుంభమేళాలకు వెళ్లే అవకాశం ఎప్పుడూ రాలేదని , ఇప్పుడు ఈ పవిత్ర ఆధ్యాత్మిక కార్యక్రమానికి హాజరు కావడం ఆనందంగా ఉందన్నారు. నేపాల్ రాయబారి మాట్లాడుతూ కుంభమేళా కేవలం మతపరమైన కార్యక్రమం మాత్రమే కాదని, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని అన్నారు. దక్షిణాఫ్రికా హైకమిషనర్ అనిల్ సూక్లాల్ మాట్లాడుతూ కుంభమేళాలో తాము పాల్గొనడానికి భారత విదేశాంగ మంత్రిత్వశాఖ అనుమతిచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇది తనకు జీవితాంతం గుర్తుండి పోతుందని ఆనందం వ్యక్తం చేశారు. కేవలం హిందువులే కాకుండా ప్రపంచ దేశాల ప్రజలు ఇందులో పాల్గొనడం భారత సంస్కృతి గొప్పదనాన్ని తెలియజేస్తుందన్నారు. తొక్కిసలాట సంఘటనతో అప్రమత్తమైన యోగి సర్కారు , భక్తుల రద్దీ క్రమబద్ధీకరణకు పలు చర్యలు చేపట్టింది. కుంభ్ ప్రాంతాన్ని నో వెహికల్ జోన్‌గా ప్రకటించింది. వీవీఐపీ, స్పెషల్ పాస్‌లను కూడా రద్దు చేస్తున్నట్టు ఆదేశాలు జారీ చేసింది.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999